శ్రీ పూర్ణప్రజ్ఞ గ్రంథమాల - పంచమ కుసుమము

శ్రీ హయగ్రీవాయ నమః

ఆత్మసమర్పణము

గ్రంథకర్త

కవిశేఖర పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు,

గుంటూరు హిందూకళాశాలా సంస్కృతాధ్యాపకులు

— ♦ —

ఈయది

శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రిగారి


ద్రవ్యసాహాయ్యమున

గుంటూరు చంద్రికా పబ్లిషింగ్ కంపెనీ వారిచే

ప్రచురింపఁబడియె.

1948

 [1-0-0



కృతిపతి

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు.

సభాంతమునఁ గృతిపతులగు శ్రీ దేశభక్త

కొండ వెంకటప్పయ్య పంతులుగారు చెప్పిన

పద్యములు



పూర్ణప్రజ్ఞులు మహా పూజ్యపాదులుగదా
ఘనతర పాండిత్య గరిమఁ జేసి
వర్ణనాతీతమౌ వారి కవిత్వంబు
రత్నరాజిత మహార్ణవముఁబోలె
కర్ణపుటంబులఁ గమనీయగానంబు
లలిత శబ్ద వ్రాత రచన వినఁగ
పూర్ణభావ ప్రభా పుంజంబు తిలకింప
జ్ఞానచక్షువుగాంచు జ్ఞానభాను

గాంధిపాదుల చరితంబు కవిత యగుట
పూర్ణప్రజ్ఞకు వినియోగ పూర్తియబ్బె
పేర్మి నాకిందు స్థానంబుఁ బెట్టియుంట
పూలు గ్రుచ్చిన నారకుఁ బువ్వుతావి
యమరినట్టుల నొక కొంత యలరె ఘనత
ప్రేమ యెఱుఁగదు మేరలు ప్రియులయెడల
వందనంబులు పదివేల వందనములు
హృదయమను పళ్ళె మందించు నిదిగొ గొనుఁడు॥

కానఁగ రాఁడు గాంధి యొకఁ గానఁగఁ జాలము వారిపోలికిన్
తానుగఁ గష్టభారములఁ దాల్చెను ముందుగ దేశభక్తికై
ప్రాణిదవానలంబనఁగఁ బోరు చెలంగెడి నౌకహాలిలో
మానఁగఁ జేసె దౌష్ట్యమును మాన్యుఁడహింసను బోధఁ
జేయుచున్

నిరశనవ్రతదీక్ష నెన్నిసారులో పట్టె,
కలహకల్లోలంబు గట్టిపెట్ట
కాళిఘట్టమునందుఁ గఠినమౌ వ్రతదీక్ష
హస్తినాపురమందు నట్లె చేసె
తన ప్రాణరక్షకుఁ దగిన భద్ర మొనర్ప
వలదని వారించెఁ బాలకులను
పరఁగ ననర్థముల్ పాయంగ శ్రీరామ
మననంబుఁ జేయించె జనులచేత

దేహ మర్పించె శాంతికై ధీరుఁ డతఁడు
మనసు నర్పించెఁ బరమేశు మహితభక్తి
తప మటన్నను నిది ఘోర తపము గాదె
తపసి యాతఁడు మహితాత్మ తపసి యతఁడు

పరమ గురు వంచుఁ బ్రణతులు భక్తితోడ
హృదయపుం బళ్ళెరపుటార్తి సదయుఁడంచు
దేశము త్తుఁ డటంచును దీపపూజ
సలిపి మ్రొక్కెద గాంధికి స్థైర్యనిధికి

విజ్ఞప్తి



ఆత్మసమర్పణ మనునియ్యది యొకఖండకావ్యము. 'ఇతిహాస కథోద్భూత మితర ద్వా సదాశ్రయమ్' అను నాలంకారిక సూక్తి ననుసరించి

శ్లో॥ భావ మిచ్ఛతి సర్వస్య నాఽభావే కురుతే మనః
సత్యవాదీ మృదు ర్దాంతో య స్స ఉత్తమపూరుషః

అను మహాభారతోక్తికిఁ బ్రథమోదాహరణమై లోకోత్తరగుణములచేఁ బ్రపంచప్రఖ్యాతి గన్న ఉత్తమపూరుషుఁ డగు శ్రీ గాంధీమహాత్ముని జీవితసంగ్రహ మిందుఁ గథావస్తువుగా గ్రహింపఁబడినది. మహాత్యాగి యగు మహాత్ముఁడు తనసర్వస్వమును బోలె నాత్మను సైతము దేశారాధన కర్పించుట యిందుఁ బరమలక్ష్య మగుట నీకబ్బమున కాత్మసమర్పణనామ ముంచఁబడినది. ఈకావ్యమిట్లు వ్రాయుదు నని నేను కల నైనఁ దలంచ లేదు. ఇది దైవవిలసితము. 1948 జనవరి 30 తేది సాయంకాలము నేను మా కళాశాలనుండి వచ్చుచుండఁగా మహాత్ముఁడు దుండగుల తుపాకిగుండులకు బలి యైనాఁడను విషాదవార్త నా వీనులఁ బడెను. దాన ద్రవీభూత మగు నాహృదయంబునుండి 'అబ్రహ్మణ్యంబబ్బా!' (తృతీయబిందువు 21) పద్యమవతరించెను. నాఁటి రేయి నిదుర పట్ట లేదు. మనస్సు మన

స్సుగా లేదు. నావిషాదమును నాల్గుపద్యములతోఁ బత్రికల కంపఁ బ్రయత్నించితిని. మఱునాఁడు శ్రీ సంపత్కుమారాచార్యులవారితోఁ గృష్ణాస్నానార్థ మమరావతి ప్రయాణము నామనస్సును మఱింత మార్చినది. అప్పుడే యీతత్త్వంశ కావ్యమునకు సంకల్ప ముదయించెను. పదపడి నాల్గు దినములకు శ్రీఆచార్యులవారు గుంటూరు నల్లచెఱువులోని తన పొలమునఁ బెద్ద పందిలి వేయించి శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి కర్తృత్వముతో జరిపిన 'మహాత్మగుర్వారాధన' మహోత్సవములో నొకనాఁడు మత్సంకల్పిత మగు ఖండకావ్యము శ్రీ దేశభక్తునకు సమర్పించు కార్యక్రమ మొకటి యేర్పఱుపఁబడెను. శ్రీ హయగ్రీవమూర్తి యను గ్రహముచే నాఁటికి నా కావ్యములో రెండు బిందువులను వ్రాసి శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుపంతులుగారి యధ్యక్షతక్రింద జరిగిన మహాసభలో మత్కావ్యమును సమగ్రముగాఁ బఠించి శ్రీ దేశభక్తునకు దేశసేవోపహారముగా సమర్పించుకొంటిని. నాఁటి సభాంతమున శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారును శ్రీ సభాధ్యక్ష ప్రభృతులును నా కావ్యమునఁ జూపిన యాదరాతిశయములే ద్వితీయ బిందు నిర్మాణమునకుఁ గారణ మాయెను. ఇట్లీ కబ్బము మొదట నొక పద్యముతో నుద్భవించి రెండు బిందువులతో పెరిగి మూఁడు బిందువులతో ముగిసిన దని విజ్ఞులకు నా విన్నపము.

కృతి సమర్పణ సభలో నాకావ్య మాలించినది మొదలు దీనిని ముద్రింప నెంతయు నుత్సాహపడి తనజన్మ

దిన మగు శ్రీరామనవమికి నచ్చొత్తించి తన కవితాప్రియ తను లోకమునకుఁ జూపిన శ్రీ జంద్యాల సీతారామశాస్త్రి గారి యౌదార్య మెంతయుఁ బ్రశంసనీయము.

'సంత్యద్యాపిచ తత్ర తత్ర కవితాగోష్ఠీషు లోలా జనా:' అన్నట్లు నేఁటికిని కవితాగోష్ఠీలోలురు లేకపోలేదు. అట్టి యీ సహృదయునిపై నేఁ జెప్పిన యాశీస్సు నిట నుదాహరించి యీ విషయమిఁక విరమింతును.

ప్రీతిన్ రాము భజించువాఁడు సుగుణా
బ్ధిన్ గాంధిఁ బ్రేమించుబల్
చేతం బొప్పెడివాఁడు రామనవమిన్
శ్రీరాము సద్దృష్టి ను
ద్భూతిం గాంచినవాఁడు కోరి కృతిఁ దా
ముద్రించె జంద్యాల శ్రీ
సీతారామయ, యీయుదారున కగున్
శ్రీదీర్ఘచిరాయుష్యముల్.

కార్యాంతరనిమగ్నులయ్యు నాకావ్యమును బరిశీలించి పీఠిక వ్రాసి యిచ్చిన సహృదయులు ప్రతిభాశాలులు నగు గుంటూరు హిందూ కళాశాలా ప్రధానాచార్యులు శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావుగారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఇట్లు
గ్రంథకర్త
పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు.



శ్లో॥ పుంజీకృతం భారతదేశపుణ్యం ?
మూర్త్యా స్ఫుర న్నార్షతపః ప్రభావః ?
భూతానుకంపా వపుషోల్లసంతీ ?
నోచే దహింసా కిము గాంధిదేవః ?

శ్లో॥ నేతా సహాయోద్యమదీక్షితానాం
సాక్షా దహింసాస్త్రరహస్యవేత్తా
యోధాగ్రణీః శాంతిరణే మహాత్మా
చిహ్నై ర్వినా భారతచక్రవర్తీ.

పీఠిక



భారతదేశము దాస్యశృంఖలలనుండి విముక్తిఁ జెందిన పరమసుముహూర్తమున మా కళాశాలయందతిశయానంద మున కాటపట్టైన కార్యకలాపమునకు సూత్రధారుడు శ్రీకవిశేఖర పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులుగారు. ఆ శుభసమయ మున వీరు స్వరాజ్యలక్ష్మీపూజ నొక సంకల్పవిధానమున సంకలన మొనర్చి ఉపాధ్యాయ విద్యార్థి బృందముల సమక్ష మున దేశమాత నారాధించినారు. అది మొదలుగ నీకవి హృదయ ముప్పొంగి, దేశమున స్వరాజ్యస్థాపనానంతరము విజృంభించిన పైశాచికక్రీడలవలన నార్తిచే నవయుచుండెను. అంత మహాత్మునివధ సర్వప్రపంచముతోఁబాటు వీరిని విషాద సాగరమున ముంచివైచినది. ఆ మహావిపత్సమయ మున మా కళాశాలలో జరిగిన సభయందు శ్రీ ఆచార్యుల వారు ముఖ్యోపన్యాస మొసగిరి. కవీశ్వరుని శోకవివశత పద్యరూపమున వెలువడినది. "By thine own tears thy song must tears beget, O poet!" అను సూక్తి నిజ మైనయెడల, వినువారల నశ్రుధారాపూరితులను గావించిన ఆచార్యులవారి పద్యము లెట్టి తీవ్రవేదననుండి యుద్భవించి యుండునో యని యాశ్చర్యపడక తప్పదు. ఇవియే యీ ఖండకావ్యమునకు బీజములు. మాతృదేశదాస్యవిముక్తి, శోకవివశత యను రెండు బిందువులతో కేంద్రీకరించిన

హృదయరాగభేదముల నొక సూత్రమున సంఘటించి రెంటికిని కారణమగు మహాపురుషునిపై నీ కావ్యమును కవి రచించినట్లు విశద మగుచున్నది.

ఇం దితివృత్తము చెప్ప ననవసరము. గాంధిమహాత్ముని లీలలు సర్వలోకవిదితములు. అతని యాత్మసమర్పణమువలని ఫలముమాత్ర మింకను అగోచరము. మానవప్రవృత్తిలో రాక్షసవిన్యాసము మతోన్మాదముగ మారణతంత్రముగ మారి భారతహైందవులను రక్తపిపాసులుగ నొనర్చినది. ఈ పిపాసాపాపఫలమే మహాత్ముని హంతకుడు.

జాత్యనుచిత మగు హింసాతత్త్వమును ప్రతిఘటించుటకు మహాత్ముడు చేసిన మహాత్యాగము నిష్ఫలమగునా? అతని మరణము సర్వప్రపంచమును కలచివైచినది. అతని జీవితమందు వ్యాపించని ప్రదేశములకుకూడ నిప్పుడు మహాత్ముని సత్యాహింసాతత్త్వములు రెండును మంత్రములవలెఁ జేరినవి. మానవుని హృదయసౌందర్యము తిఱిగి వెలుగు సూచనలు పొడగట్టుసమయ మిదియే.

కవివర్యుని లేఖిని మహాత్ముని విషాదగాథ చిత్రించి, అతని తత్త్వసారమును పాఠకులహృదయభూముల చిల్కి మధురవ్యవసాయమున సత్యాహింసాబీజములను నాటి, అతిరేకముగ ధర్మపైరులను జేయఁ బూనుట భారతపాపాచరణకొక నిష్కృతి. అదియే కాదు. వీరికవిత మహాత్ముని వచనముల లాలిత్యమును బోబెట్టకయే ఆంధ్రలోకమున వెదజల్లుచున్నది. మృదుమధురములగు మహాత్ముని సూక్తులు వీరి

లేఖినినుండి యహీనశక్తితో వెలువడుటకు కవిశేఖరుని శేముషీప్రభావమే కారణము గాదు నిరంతవ్యాసంగమునను వ్యవసాయమునను ఈ కవి మహాత్ముని వైజ్ఞానికాశయములను తన జీవితమున కార్యాచరణరూప మొందించిన నిరాడంబరజీవి. తన వైదుష్యమునకు సరియైన మాతృసేవ తాను జేయుచు, మాతృభాగమైన సుఖదుఃఖములకు రెచ్చుచు క్రుంగుచుండు హృదయరాగమున ద్వంద్వరహస్యవేత్తయై, తాత్త్వికవిచారమున మునిగినజిజ్ఞాసువు. పూర్వప్రజ్ఞుడు రసజ్ఞుడగుట విషయవిమర్శయందు ఘనుడు. అజ్ఞాత హృదయరాజ్యమునకు సైతము కవితాదూతికలవలన మహాత్ముని బోధసుధ నందఁ జేసినకవి యీతఁ డనుటలో నతిశయోక్తి లేదు. మహాత్ముని యాత్మార్పణము వలన శోకకర్శిత మయికూడ నీ కవిశేఖరునివాణి యింత సుందరమధుర మగుట "కవిశుచి" యను సత్యమునకు నిరూపణము.

శ్రీ ఆచార్యులవారి కవితాశక్తిని గూర్చి విస్తరించి వ్రాయుటకిది యవకాశము కాదు. ఒక విశేషముమాత్రము విన్నవించఁ దలచితిని. ఆంగ్లేయభాషలో Metaphysical Poets అనఁబడు వారి కవితా లక్షణములు కొన్ని వీరి రచనలయందు గోచరించుచున్నవి. తాత్త్విక వైజ్ఞానిక విషయముల నలంకారములలో నిముడ్చుట, అసాధారణమగు వస్తువులను ఉపమానములలో వాడుట, ఉత్ప్రేక్షలో నతిసాహసము. భాషాప్రయోగములో హృదయంగమమగు నిరంకుశత్వము శ్రీ ఆచార్యులవారికవితలో నాకత్యంతానం

దము కలుగఁజేయువిషయములు. ఇందు కుదాహరణములుగ నీపద్యములను పరిశీలింపు డని పాఠకులను వేడుచున్నాను:-

ప్రథమబిందువు—11, 19, 35, ద్వితీయ బిందువు-13, 69, 81, తృతీయ బిందువు— 33, 34, 50, 51 తృతీయ బిందువులోని 41, 42 పద్యముల లోని యఖండ నమ్రిత 48 లోని యద్భుత భావము ప్రత్యేకముగ గమనించ వలెనని చదువరులకు ప్రార్థన.

ఈ తెలుంగునాట గాంధీ కెనయగు నుత్తమున కీచిన్ని పొత్తము నుపహారముగ నొనర్చుట యతి సమంజసము. దేశభక్తుని దేశభక్తి, ప్రజానురక్తి, సాత్త్వికశక్తి యెఱుంగని వారులేరు. వారు మహాత్ముని యాంతరంగికు లగుటంజేసి ఇతరులకన్న విశేషదుఃఖమునకు లోనగుట యూహ్యము. ఈ దుఃఖమును ద్రుంచుటకు పూర్ణప్రజ్ఞుడు పూనిన పూనిక మిక్కిలి కొనియాడదగినది. విశ్వశ్రేయోదాయక మగు కావ్యలహరిలో కవిశేఖరుడు తేలి దేశభక్తుని తేల్చినాడు.

N. B:- ద్వితీయబిందువు—100, 101 పద్యములలోని విషయము:- ఆగష్టు 15 వ తారీకునకు ప్రధానమంత్రి నెహ్రూ కందునట్లుగా శ్రీ ఆచార్యులవారు రచించిన "స్వాతంత్ర్య భానూదయ" మను శ్లోకాష్టకమును కళాశాలా పక్షమునపంపు భాగ్యము నాకు కలిగెను. కొలదిదినములలో ఢిల్లీ నుండిఆశ్లోకములందినట్లు దాని సౌందర్య మాధుర్యములకు పండిత నెహ్రూ మిక్కిలి సంతుష్టి జెందినట్లు జవాబు వచ్చినది.

వల్లభజోస్యుల సుబ్బారావు,
బి. యె. ఆనర్సు,
ప్రిన్సిపాల్, హిందూకాలేజి గుంటూరు.

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము



(ప్రథమ బిందువు)



శ్రీరమణీమనోహరుఁడు చిత్తమునం దనుఁ బాయ లేక యె
న్నోరకముల్ వతారముల నూని భజింప,నిటున్ సురల్ జనిన్
ోర, విదేశపార్థివులకుం గను గుట్టెడుకల్మి నొప్పుమా
భారతమాతకున్ సకల భాగ్యసమేతకు మా సుమాంజలుల్

భారతమాతృదాస్యమును బాపఁగఁ గవ్వముగా సహాయధి
క్కార,మహింస త్రాటఁ జిలుకన్ జిలుకన్ విబుధుల్ స్వరాజ్యల
క్షీరమ దాస్యమోక్షసుధ మేల్ మణులన్ వెదఁజల్లినట్టి మా
భారతదుగ్ధసాగరము భాసిలుతన్ బరిపంథ్యధృష్యమై 2

ఇందిర యుల్లమే పడుకటిల్లుగఁ దన్ను సుఖాబ్ధిఁ దేల్పఁ, గా
వ్యేందిర కృష్ణరాయ ధరణీంద్రునిగారపుబిడ్డ బుద్ధి నా
నందరసాధిరాజ్యము నొసర్ప శ్రీకాకుల మేలు దేవతా
వందితుఁ డాంధ్రవిష్ణువు జవంబున మా కిడు నాంధ్రరాష్ట్రమున్

ఆంధ్రవిష్ణువునకు నమరేశునకు నాశ్రి
యం బిచ్చి యర్పించునాతిథేయి !
నన్నయ్యభట్టు తిక్కన్న యెఱ్ఱన ముఖ్య
కవిశిఖామణులను గన్నతల్లి !
రాజరాణ్మనుమభూరమణ కృష్ణకుమా
కాంతుల మన్ననల్ గనినరాణి !
గౌతమీ కృష్ణవేణీ తుంగభద్రా పి
నాకినీ తటినుల సాకుమాన్య !
మేటిసచివోత్తములఁ గన్న మేలుబంతి !
బుధవరేణ్యుల నొసఁగినపుణ్యరాశి !
ఫలవలసుపావనాచలభాసమాన !
ఆంధ్రమాతా ! జోహారు ! జోహారు తల్లి ! 4

అమలగాంధీ సునీతి మార్గావతీర్ణ !
హస్తినాపుర రత్నసింహాసనస్థ !
సచివ నెహ్రూభుజన్యస్త సర్వభార !
స్వాగతము రాజ్యలక్ష్మి ! సుస్వాగతంబు ! 5
హరిచక్రంబొ ! అశోకభూరమణుదీ వ్యద్ధర్మచక్రంబొ ! శ్రీ
'చరకా' చక్రమొ! యంచుభారతజనుల్ చర్చించుచున్ నెమ్మదిన్
ముఱియన్ నూతనరాజ్యచిహ్నమగుమామువ్వన్నెజెండాపురిం
బురి నూరూర వెలుంగుఁగా వుతనభంబున్ ముట్ట జైజై ధ్వనుల్

ఖద్దరు గట్టుజోగియఁట గాలికిఁ గొట్టుకపోవునంట మేల్
మద్దతు సత్యమంట కొఱమాలినవస్తులె శస్త్రమంట బల్

ద్ద యహింస యస్త్ర మంట పేర్వడువీరులమాఁరగాస్త్రముల్
ద్ధర వృచ్చి రాజ్యరమణిం గొనివచ్చినగాంధి నెన్నెదన్. 7

ఁటల్ వాఱి శిరంబులుం బగులఁగా భీతిల్ల కుల్లంబునన్
ాటీపోటులదప్పి రక్తఝురు లొల్కం జేసి చల్లార్చుచున్
ాటంబా సడి సైఁచి ప్రాణబలులన్ గారామహాశక్తి యా
ాటం బూడ్చినత్యాగమూర్తులకు వీరస్వర్గ మేపారుతన్. 8

కమదూరంబు స్వరాజ్య, మొప్పదు స్వతంత్రత్వంబిసీ! దేశభ
క్తి మహాదోషము, మేటితప్పిదము 'వందేమాతరం' గాంధిటో
మహానర్థము, నౌపరిభుత్వమును మార్పింపంగనౌ పోరిలో
ిమలన్ సైఁచిన దేశబాంధవుల కస్మద్భక్తిపుష్పాంజలుల్

ాల్లి సుధాపరిదానమున దుస్త్యజదాస్యము మాతృదేవికిం
దెళ్ళఁగఁ జేసినట్టి కులదీపకుఁడౌ గరుడుండు వోలె బల్
ుల్లులుఁ ద్యాగులై భరతమాతృ మహాదృఢదాస్యశృంఖలా
ల్లులఁ ద్రెంచినట్టి గుణవంతులఁ గొల్తును దేశభక్తులన్. 10

ఁలవా రేనియు లేనివారె భువికింగాకున్న లే కుండియుం
గలవారే నిజమాతృదాస్యమునకై కాయంబు నర్పించుచో;
ఁలఁడో! లేఁడో! యటంచువ్యర్థమగువాగ్వాదంబు మా కేటికిన్
గలవాఁడే యని మ్రొక్కువాఁడ సుభటాగ్రభ్రాజి నేతాజికిన్.

చరకాచక్రముఁ దాల్చి ఖద్దరు నె దీక్షం గట్టుచున్, గాంధి దే
వర గా నెంచి స్వరాజ్యమంత్రి మెద నావర్తించుచున్ దేశసు
స్థిరదాస్యంబు నణంప వల్లభులకుం జేదోడు వాదోడులై
చెఱలం జొచ్చినవీరకాంతల 'నమస్తే' యంచుఁబూజించెదన్.

చెఱసాలం గడగండ్లపా లగుటకుం జిత్తం బనాయత్తమై
యుఱకన్ సిగ్గిలుకొంచు శాంతిసమర వ్యూహంబునన్ జిక్కియే
ధరిఁ గన్గొని స్వరాజ్యయోధవరులన్ ద్రవ్యోపహారాదులన్
సరటాభక్తి భజించునర్థపతులన్ శ్లాఘింతు నొక్కింతగా.

మగని కేడుచుసతిచెంత మగువ లట్లు
అన్నపజ్జ జందెముఁ దిప్పననుజులవలె
పనులతఱిఁ బాఱి ఫలములపట్లఁ జేరు
ఉత్తపాత్రసమితులపై రెత్త నేల ? 14

సలహాలిచ్చి పిశాచరాజ్యమునకున్ సాయంబుఁ జేకూర్చుచున్
దలిదాస్యంబు స్థిరీకరింపఁ గుహనాతంత్రంబు సాగించుచున్
బలవంతాన స్వరాజ్యసాధకులకుం బ్రత్యూహముల్ పన్ను బల్
కలుషస్వాంతులు స్వార్థతత్పరులుమతాక్వ్యంబునందస్థులుల్.

సిరులకుఁ దానకంబులు వశీకృతలోకము లుల్లసన్మనో
హరసుకుమారగంధవహ హారి పరిమళభాసురంబు లు
ద్ధురసరసాళి గానరవ ధూర్వహముల్ కవివర్ణ్యముల్ మహా
త్తర మకరందవార్ధు లెదఁ దాల్తు మహాత్ములసూక్తిమంజరుల్

భూతదయబోధపఱతువు బుద్ధుఁడవొకొ ?
రెండుమాటలు లేవు రాముండ వొక్కొ ?
బ్రహ్మచర్యోజ్జ్వలుఁడవు దేవవ్రతుఁడవొ ?
తెలుపు మెవ్వఁడ వీవు గాంధీమహాత్మ !

మించు వెలుఁగును రాట్నాన మేళగించి
రఘుపతీ! రాఘవా! రాజ! రామ! యనుచు

దేశసౌభాగ్యమునకు బోధించి తేది ?
గుణగణమొ ! రామభూజాని గుణగణంబొ !

'చరకా' చక్రముఖంబునన్ భరతభూ స్వర్యాభ్రుహంబెక్కి సం
తరణోపాయము బోధచేసితి మహాత్మా! నీవు వాల్మీకివో?
పరబందీకృత హీర భారత మహీపాంచాలికా దైన్య ని
ర్హారణాక్షయ్యపటప్రవర్షక మహీయః కృష్ణమేఘంబవో? 19
హింసామార్గము నాకసమ్మతము మాయింపంగ నద్దాని మీ
మాంసింతున్ భరతావనిం గృపయె సామ్రాజ్యంబుఁ బాలింపనౌ
హింసాఘాతుకి రాజ్యపాలనము. నే నీక్షింప మున్నుండె నన్
హింసింపుం డని ప్రాణమిచ్చినగుణాబ్ధీ! గాంధి! జేజే లివే.

నా పేరు బుధులు పూర్ణప్రజ్ఞుఁ డందురు
పుట్టుపేరో! అది పెట్టుపేరొ !
నాజన్మభూమి పెన్నాతటినీతటం
బున నెసంగెడిసంగమనెడియూరు

నా నేరిచినయభిమాన శాస్త్రము శేష
శాసిత శబ్దానుశాసనంబు
నావృత్తి గుంటూరునగర విద్యాలయ
సంస్కృతాధ్యాపనాచార్యపదవి

ఇట్టియీనేను నీవిషాదేతివృత్త
మనఘ! 'ఆత్మసమర్పణ' మన్న పేర
ఖండకావ్యమ్ముగా వ్రాసి కొండవెంక
టప్పయార్యునకున్ భక్తి నప్పగింతు. 21

నా కనుఁగుమిత్రుఁ డనుచున్
వాకొనెదవో నీవు దేశభక్తు నెవని నా
ధీకుశలున కర్పించుట
నీకె సమర్పించినట్లు నే మది నెంతున్. 22

న్యాయవాదియు మఱి యాంధ్రనాయకుండు
దేశభక్తుండు తగును త్వదీయకృతికి
'కవిశుచి' యటన్న వేదవాక్యంబు దప్ప
నాకు యోగ్యత సున్న నిన్ వాకొనంగ. 23

శూరుఁడు కృతవిద్యుఁడు సే
వారతుఁడు సువర్ణపుష్ప వసుధ నొనర్పన్
నేరుతు రఁట నీకతమున
భారతము త్రిధా ప్రసిద్ధిఁ బడసె మహాత్మా ! 24

త్యాగివి పుణ్యమూర్తివి మహాత్మక! నీవె సుమా త్వదస్థిస
త్యాగము మాకుమాకనుచుఁ బుణ్యనదుల్ జలధుల్ స్వదేశభూ
భాగము లన్యదేశములు పంచుకొనెం దుద కింత బూదెయున్
లోఁ గొన వాయెఁగొన్ని మహిలోనిదెయాత్మసమర్పణంబనన్

ఆపాతాళము త్రివ్వ సాగరులు యజ్ఞాశ్వార్థ మాగుంటకున్
వ్యాపించెన్ సుయశంబుసాగరము నా, బాబూజి! త్వద్భస్మపుం
బ్రావుం గాంచనివారు త్రివ్వరఁటత్వత్పాతస్థలిన్ మృత్స్నకై
కూపంబో! యదిపుణ్యవాపియొ మహాకూపారమో! కాదొకో!

జీవుఁడా! రామునకు మేనా! పావకునకు
మన సహింసకు, నది కెమ్ము. మహికి బోధ,

సుతనమా! దేశభక్తుల కప్పగింత
సనమహాత్మని యాత్మసమర్పణంబు. 27

పయిం జేసిమ నీకావ్యరూప మూని
దేశభక్తుఁడ! వలచె గాంధీజి నిన్ను
ఆఁడిల్లి మహాత్మవియోగమునకు
వారిఁ జూపింపవయ్య నీవారి కెల్ల. 28

పెద్దను వృద్ధవివాహం
ద్దిర! నామెడకుఁ గట్ట నగునే? యంచున్
గద్దింపకుమా కబ్బపు
ముద్దియఁ గొనువార లమరమూర్తులు సుకృతీ! 29

వితాసంజీవనిచేఁ
గవులు పునర్జీవితులను గాఁ బొనరింతుర్
సవి మృతుల నె; కృతికన్యా
వపాణిగ్రహణ మబ్బునా? యలఁతులకున్. 30

పాణిగృహీతియుఁ బోలెన్
పాణిగృహీతయునుబోలెఁ బరమసుఖంబీ
ప్రాణి ఘటియించు గాంధీ
ప్రాణసమానునకు దేశభక్తా! నీకున్। 31

శయ బహూకృతీచ్ఛమెయి నిక్కృతి సత్కృతిపాత్రి! ఈకథా
నాయకులౌ మహాత్ములకు నచ్చిన నెచ్చెలి వోట నాంధ్రభూ
నాయకమౌళి వోటఁ దగునాథుఁడ వాత్మసమర్పణంబు గో
రియుత! కొన్మ దీని నొక చిహ్నముగాఁ దమ దేశసేవకున్.

నాయకుఁడు లోకవిఖ్యాతనాయకుండు
దేశసేవాపరుండు గాంధీజి బాబు
కాన నాకావ్య మెట్లున్నఁ గౌతుకంబుఁ
గూర్చ నైనను గృతికన్యగుణము వినుము. 33

సుమమంజరులకుఁ గూరుములు చూపదు గాని
సూక్తిమంజరులపైఁ జూడ్కి నిలుపు
అంగరాగములకై యలుగదు గాని కా
వ్యాంగరాగమున కెంతైన వాఁచు
కనకసత్కృతులకుఁ గలవరింపదు గాని
కనదలంకృతులపై గన్ను వేయు
ఆభరణధ్వను లాదరింపదు గాని
అనురణనధ్వని కాసఁ జూపు

నిలుచుఁ దలవాకిటనె సరసులు భ్రమింప
రచ్చలకు నెక్కి వలపించు రసికవరుల
తెలిపితిని నీకుఁ గృతిపతీ! దీనిప్రకృతి
కోరఁ దగు నివ్వి కబ్బపుఁగూఁతుపట్ల 34

ఆర్య! స్వాతంత్ర్యదీక్ష నీ వప్పుడపుడు
శాసనోల్లంఘనంబును సలిపినట్లు
అతినిరంకుశ యిదియు శబ్దానుశాస
నంబు రసదృష్టి నుల్లంఘనం బొనర్చు. 35

నీ కభ్యుదయపరంపర
చేకూర హారిం దలంచి చెప్పెడిగాంధీ

జీకృతి కాత్మసమర్పణ
కీకరణిఁ గథాక్రియము కృతీశా! వినుమా. 36

* * *

జనియించినాఁడు ఘూర్జరమున నది స్వీయ
జనిచేతఁ బుణ్యదేశమ్మగాఁగ
నేరిచినాఁ డాధునికపద్ధతిగ విద్య
సమకాలికులమానసములఁ ద్రిప్ప
గేస్తయినాఁడు శ్రీ కస్తూరిబాయి
యర్ధాంగియై నడువగా నడుగుజాడ
వెలిఁగినాఁ డంబరవీథి సూర్యుఁడు వోలె
ఆదర్శనాయకుండై ధరిత్రి
శపథ మొనరించినాఁడు దేశమును దాస్య
ముక్త మొనరింప స్వాతంత్ర్యమును గడింప
ప్రతిన నెఱవేర్చెఁ దనదుజీవితమునందె
సిద్ధసంకల్పుఁ డతిధన్యజీవి గాంధి. 37

బాల్య మాదిగ నింటను బైటఁ బాఠ
శాలల విదేశముల మహాసంకటముల
నీతి నియమంబులను సత్యనిష్ఠ దప్ప
కుండ వర్తించినట్టిధీరుండు గాంధి. 38

మద్యసంసేవనంబును మాంసభుక్తి
తప్పుగానట్టిదేశానఁ దా వసించి
ముట్ట నీరెంటి నని యొట్టు పెట్టి ప్రతినఁ
దీర్చినట్టి మహాజితేంద్రియుఁడు గాంధి. 39

భారతీయుల సర్వాధికారములను
గౌరవంబుల నిల్పఁ గంకణముఁ దాల్చి
వీరుఁడై ప్రతినన్ నెఱవేర్చె దక్షి
ణాఫ్రికా దేశమున నీగుణాంబురాశి 40

పరదేశంబుల భారత
నరులన్ నీచులుగఁ జూడ నలుఁగుచు, వీరల్
హరిజనులయెడలఁ జేసిన
దురితం బని యంటరామిఁ దొలగించె దయన్ 41

అన్నము లేక వీఁపునకు నంటినడొక్కలతోడ మేనిపై
నున్నను మానరక్షణకు నోఁపనిచింపులతోడ 'అన్నవో
అన్నము' తల్లులార! యని యాకటఁ దూలెడు పేదవారిఁ గ
న్గొన్నపు డెల్ల నాబుధున కున్ గరఁగున్ మది వెన్నకైవడిన్

కమనీయవారి ముక్కారు ఫలించుకే
దారంబు లున్న వాహార మిల్ల
భరతోర్వి నేనుఁగుపాఁడి యున్నను బేద
వారు ద్రావఁగ గంజినీరు సున్న
ప్రతివత్సరము దండిపంట పండెడు ప్రత్తి
చే లున్న మెయినిండఁ జేల మరుదు
కూర్కుఁ బశుల కేని గూడు లున్నవి గాని
నిజపేదలకు నిల్వ నీడ లేదు

భరతమాతకుమాగు లిప్పుగిది నలఁగఁ
బరులు దేవేంద్రభాగ్యసంపదల మెలఁగ

ఱంపపుంగోఁతగాఁగ నూఱటము లేక
గాంధి చీకాకుఁ జెంది యిక్కరణిఁ దలఁచె 43

కోరను రాజభోగములఁ గోరను స్వర్గసుఖం బొకింతయున్
గోరను బ్రహ్మలోకమును గోరను బో! అపునర్భవంబ యేన్
గోరుదుఁ గట్ట గుడ్డ తినఁ గూడును లేక దరిద్రదేవతా
క్రూరదృగగ్నిపాతములకున్ గుఱి యాప్రజ నుద్ధరింపఁగన్.

'మానుషంచ' యటన్న యామ్నాయసూక్తి
మానసంబున నెంచి ప్రమాణ మూనె,
ఆత్మ మానవసేవ గీతాధ్యయనము
తత్ప్రవచనము జీవితాదర్శములుగ. 45

ఏయెడ జన్మ మిచ్చెఁ బరమేశ్వరుఁ డచ్చటఁ దోడివారికిన్
సాయము చేయలేనినరు జన్మము వోలె ధరిత్రి కద్రులున్
దోయధులున్ భరంబు లని తోఁచవు చేసెద నే దరిద్రనా
రాయణసేవ, దానికి స్వరాజ్యము ముందరగా 'గడింపనో.

ఎక్కడ నేనియుఁ గలదే
అక్కట! ఒకజాతిమీఁద నధికారము వే
ఱొక్కటి సేయుట తగ దీ
ఫక్కి నివార్యంబు న్యాయపథ మేర్పడనో. 47

కలుషవారణ బద్ధకంకణల్ గంగాది
పుణ్యస్రవంతుల పుట్టినిల్లు
ధర్మసంస్థాపనార్థముగావతీర్ణులౌ
రామకృష్ణులకు నా రామసీమ

పాణినికాణాదబాదరాయణముఖ్య
దార్శనికులకు శుద్ధాంతగృహము
శంకరరామానుజద్వైతసంప్రదా
యాచార్యులకు నుపన్యాసవేది
దేవతాయతనములకుఁ దావలంబు
రాజపీఠంబులం గన్నరత్నగర్భ
క్రొత్తనాయకమణుల కుత్పత్తిభూమి
భారతమునకు దాస్య మేపాపఫలమొ! 48

ఇచ్చెను భారతావని సురేశుఁడు లేఁడన స్వర్గలక్ష్మికిన్
వచ్చినవాని నొక్క నరనాథుని నాఁటియదృష్టరేఖకుం
బొచ్చెము గల్గ నేఁడు పరభూపతి బానిసయాయెఁ దొంటియ
భ్యుచ్ఛ్రయపున్ దినాల్ భరతభూమికి వెండియు వచ్చు నన్నఁడో

తల్లిదాస్యంబుఁ దీర్పనితనయుఁ డేల?
ప్రజలకష్టంబు లరయనిబ్రతుక దేల?
అనుచు యోజించునమ్మహాత్మునకుఁ గలను
రాత్రి దర్శన మిచ్చె స్వరాజ్యలక్ష్మి. 50

అద్భుతం బగుతద్రూప మరసి భరత
మాత మాయమ్మ యని లేచి జోతలిడెడు
ధన్యజీవను మోహనదాసు గాంధి
నరసి దీవించి యీరీతి ననియెఁ దల్లి. 51

తల్లిఋణమును దీర్పనితనయుఁ డేల?
అన్న నీపూన్కికిన్ విజయంబు వత్స!

'భారతమునకు దాస్య మేపాపఫలమొ!'
అంటి వాసంశయముఁ దీర్చు చుంటి వినుము? 52

నన్నున్ భారతమాతగాఁ దెలియుమన్నా! యొక్కకాలంబునం
దౌన్నత్యంబు వహించి నా కుపమ నేనై యెన్నికం జెందితిన్
విన్నా వీవును వృత్రహత్యాఘమై వెంటాడ స్వర్గేందిరన్
బున్నెంపున్ గనిఁ బాసి వేల్పుదొరయంభోజంబునన్ దాఁగుటల్

అత్తఱి రాజులేమిఁ ద్రిదశాలయలక్ష్మి విషణ్ణచిత్తయై
తత్తఱమందుచుండ విబుధప్రవరుల్ నహుషున్ శతక్రతున్
గొత్తమహేంద్రుఁ జేసి తమకున్ బతియై దివి నేల వేఁడఁగాఁ
బెత్తనమున్ వహించి పృథివీపతి రాజ్య మొనర్పఁ బెంపునన్

నవ్వుటాలకు నే నొక్కనాఁడు స్వర్గ
లక్ష్మితో నంటి సరససల్లాపగోష్ఠి
మర్త్యు లగుదురా? యధికు లమర్త్యులొక్కొ!
నాఁ దదాధిక్యముం జాటు నామ మనియె. 55

(భారతి)

చిరజీవిత యధికతకుం
బరమావధి యౌని కాకి పరమార్చ్య మగున్
సురతాణి! వినవె? 'పాపీ
చిరాయు'వంచుం గదా విశిష్టోక్తిమహిన్. 56

(స్వర్గలక్ష్మి)

ఉన్నతస్థానమె యమర్త్యు లుత్తము లని
చాటుచుండంగఁ జర్చింప నేటి కింక

మధ్యమస్థానగత వయ్యు మమ్ము నూర్ధ్వ
లోకవాసులఁ దగునే నిరాకరింప ? 57

(భారతి)

వాస్తవమె సుర లుత్తముల్ వారియొడయఁ
డుత్తమోత్తముఁ డౌనా! కాఁడో! వచింపు ?
ఉత్తమోత్తముఁడే యని యొప్పుకొన్న
మర్త్యు లుత్తము లనియె నీమతముగాదె ? 58

(స్వర్గలక్ష్మి)

ఏమితర్కమె ? భారతీ! యెన్నవలయు
నామతము సూటిగ గ్రహించినావు భళిర !
అమరపతి యుత్తమోత్తముఁ డన్నమాత్ర
మర్త్యు లుత్తము లనుట యేమాడ్కిఁ జెపుమ ? 59

(భారతి)

అమరపతి యుత్తమోత్తముఁ డంటె వీవె
నేఁడు మానవహుంపావనీనేత మర్త్యుఁ
డమరపతి యాట నుత్తమోత్తముఁడు గాన
మర్త్యు లుత్తము లని నీదుమాత మటంటె. 60

(స్వర్గలక్ష్మి)

కుదురు సమస్తరోగములకున్ నెలవాకృతిమార్చు హేయమౌ
ముదిమికి, మాతృదారసుత ముఖ్యసుహృత్ప్రియబంధునాశనా
పదకుఁ డికాణ, కాలునకుఁ బండినపంట, మనుష్యదేహ మె
ప్పుడు పగవాని కేని, నది భాగ్యముగాఁ దలపోయుదే! సఖీ!

నయనంబులందు నానందాశ్రువులె గాని
కన్నీరు మఱి దేనఁ గాన రచట
ప్రియురాండ్రకౌఁగిళ్ళఁ బ్రిదులుతాపమె గాని
పెఱతాపముల కందుఁ దెరువు లేదు
పొలయల్కచే నొత్తిగిలుటలే గాని యు
క్కడ దీక్షవిప్రయోగములు సున్న
ఎద భోగములఁ గోరు నెలప్రాయమే గాని
బాల్యంబు ముదిమి యాపజ్జ లేవు.

మంచిచదలేటి పసిఁడితామరలమీఁది
గాలి పొలయంగ, వెన్నెల గాయుచుండ,
నందనోద్యానవీథి నానందపడక
కోరు భూలోకఘోరాఘకూప మెవఁడు ? 62

(భారతి)

చిక్కులపుట్టినిల్లయిన చెడ్డచెడారమె మర్త్యదేహ మా
నిక్కము, భారతావని జనించిమృతించినఁ జాలు నొక్కనాఁ
డొక్కక్షణంబు భక్తిజలజోదరు ధ్యానమొనర్ప మోక్షముం
దక్కఁ గొనండె? విష్ణువు నెదన్ మఱపించెడు భోగమేటికిన్

పీల్చి యింద్రియములఁ బిప్పి పిప్పిఁ జేసి
యాగపుణ్యాలఁ జెఱచుమీభోగభూమి
కర్మముల దేవదేవునికరుణ నిత్య
భోగములఁ గూర్చుమాకర్మభూమి కెనయె ? 64

(స్వర్గలక్ష్మి)

భారతీ! వింత నీవాద మౌర! తెల్ల
వాఱుదుఁ దేవతలఁ గొల్చువరము లందు
మర్త్యుల కమర్త్యులకును సామ్యంబు గలదె
దేవదాసు లటంచు గుర్తింపు వరుల 65

(భారతి)

సేవ్యుఁ డితఁ డంచు నీతండు సేవకుఁ డని
వారిమోములయందున వ్రాయఁ బడునె?
వేలుపులు నేఁడు నహుషభూవిభుని గొల్చు
కతన మానవదాసులు గారె వారు? 66

(స్వర్గలక్ష్మి - కోపముతో)

కాలము గాక నాకపతి కానలఁ బట్ట, నరాజకత్వ దో
షాల నడంచుపొంటె నహుషక్షితినేత శతక్రతుం డటం
చేలికఁ జేసినంత సుర లెల్లరు మానవదాసు లంచు బల్
హేళనఁ జేయ వత్తువు సురేశ్వరి దాసిగఁ గానిపించెనే? 67

నవ్వుల కైన నిట్లు తగునా? నను నాఱడిపెట్ట? నీసడిన్
రవ్వయు నైఁప శాపమయి రాచెడు నీయపచార, మాత్మలోఁ
బువ్వులఁ ద్రొక్కుచుంటినని పొక్కెద, నీదుకుమారులొండొరుల్
క్రొవ్వునఁ బోరఁగాఁ బరులకున్ వశవై మను దాసివై యిఁకన్

(భారతి దీనముగా)

తల్లీ! నవ్వుచు నన్నదాని కిటు సంతాపంబునన్ శాప మిా
నుల్లం బాయెనె? యెట్టు లోర్తుఁ బరదాస్యోగ్రార్తి రామాదిభూ
భృల్లోకాదృత కీర్తిశిక్షి తగునే యీనాకు? నా కేశసం
పల్లక్ష్మీ! కరుణించి శాపము మరల్పం జేయవే? ప్రొక్కెదన్

(స్వర్గలక్ష్మి)

పాప మొనర్చితిన్ బరమ పావని! భారతమాత! నీ కిటుల్
శాప మొసంగి, మించెను విచారము పీడు కలిన్ మదుక్తమా
శాపము స్వల్పకాల ముపచర్యము పిమ్మట దాస్యశృంఖలా
రూపము తావకీన ముపరోధముఁ బాపుదురమ్మ నీసుతుల్.

ఘనులు స్వతంత్రతాప్రియులు కారణజన్ములు లోకబాంధవు
ల్వినుతులు దేశభక్తులు వివేకధురీణులు దేవదాసలాం
ఛనులు మహాత్ములైనతనుజన్మలమూలమునన్ మహోన్నతి
గ్గనియెదు దాస్య మీఁగెదవుగాక చలింపకుమమ్మ భారతీ!

అనుచు నన్నాడించి యాయమ్మ చనియెఁ
గుడిచి కూర్చున్నదాని కీబెడద వచ్చె
కలఁచఁ జన దన్యమనను నవ్వులకు నేని
కొడుక! తచ్ఛాపఫల మిప్డు కుడుచుచుంటి 72
మసి యొనర్పఁగ నాదు బానిసతనంబు
యతన మొనరించుచున్నారు సుతులు నేఁడు
వత్స! నూతనశక్తి నీవలన దాస్య
ముక్తి యా నట్టిలక్షణమ్ములు తనర్చు 73

నీవిజ్ఞానము నీతినైపుణియు నీ నిర్ణిద్రసత్యవ్రత
ప్రావీణ్యంబు క్షమాదయాది గుణసంపత్తుల్ విశాలంబులౌ
భావంబుల్ నయబోధ విశ్వజనసౌభ్రాత్రం బహింసాప్రజా
సేవల్ నిన్ను మహిన్ మహాత్మబిరుదశ్రీపాత్రముం జేసెడిన్.

నీదువచనమ్మె వేదమై నెగడు దాస్య
మోక్షమునకే నినున్ రామమూర్తి పంపె
బన్నములు నాకుఁగాఁబడు నిన్ను రామ
మూర్తికరుణించి ఫలముగా మోక్ష మొసఁగు. 75

వత్స ! నీకీర్తి సర్వప్రపంచమందుఁ
బొలుచు నిన్నెల్ల రాదర్శపురుషుఁ డనఁగ
అనుచు దీవించి నిలిచినయమ్మ కాద
రమునఁ బ్రణమిల్లి గాంధి ఖేదమునఁ బలికె. 76

తాలిచినాఁడు మాంధాత యేనృపలక్ష్మి
 సాలభంజిగ భుజాస్తంభమందు
రక్షించినాఁడు శ్రీరామభూజాని యే
 రాజ్యలక్ష్మిని రామరక్ష గాఁగ
పాలించినాఁ డేవిశాలరాజ్యము నృపుల్
 జేజే లిడఁగఁ బాండురాజసుతుఁడు
ఏలినాఁ డతిదయాశీలుఁ డశోకభూ
 పాలుఁ డేరాజ్యరమాలలామ

అట్టిభారతలక్ష్మివా ? అమ్మ ! యెన్ని
నాళ్ళ కగుపించితివి వందనములు తల్లి
ఎగిరె మువ్వన్నె జెండా యదే యశోక
ధర్మచక్రింపుటూనవాల్ ధన్యతముఁడ 77

నమ స్తేఽంగవంగాది దేశై ర్విశాలే
సమస్తై శ్చ సస్యై ర్జనాధారభూతే
నమ స్తే బ్ధిభిః పర్వతై ర్దుర్గమార్గే।
నదీబి ర్మహర్ష్యాశ్రమైః పుణ్యభూమే ! 78

జనని ! నీదయ కలుగ నసాధ్యమేమి ?
కంటఁ దడిఁ బెట్టఁ బోకు మోపంటవలఁతి !
లోకమాన్యులు నీసుతుల్ నాకుఁ గలరు
తోడు, నీదాస్యశృంఖలఁ ద్రుంచివైతు 79

అని పునఃపునరభివాదనాదికముల
మాతృదేవిపదంబుల మౌళిఁ జేర్చి
లేచి కను విప్ప నెవ్వారు లేరు, కోళ్ళు
కొక్కొరో కో యటంచును గూయుచుండె 80

విస్మయంపడె నిది యేమి వింత యనుచుఁ
గలయొ ! నిక్కమొ ! యని మదిఁ గలవరపడె
మంచి దేమైన నగుఁ గాక మాతృదాస్య
బంధముం ద్రెంతు నని గాంధి పట్టు పట్టె 81

ఖండితమాతృదాస్యపటు కర్కశశృంఖల ! ఆంధ్రనాయకా
ఖండల ! న్యాయవాదిపదగౌరవదాయి నిజప్రవర్తనా !
పండిత మండితా! సుగుణ భాసుర ! భూసురమండలీ శిరో
మండన! దేశభక్త పదమానిత! సన్నుత వేంకటేశ్వరా! 82

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ, కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ బ్రథమ బిందువు

శ్రీ

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము



(ద్వితీయ బిందువు)



శ్రీమదలమేలు మంగా
స్వామి పదాంభోజ నిరత! సౌభాగ్యయుతా!
ధీమహితా! నవకవితా
భామాగుణరక్త! దేశభక్తా! వినుమా 1

నిద్దురపోఁడు గాంధి జననీదృఢదాస్యము రూపుమాపఁగా
నెద్దియుపాయమౌ! యనుచు నెప్పుడు యోచన చేయుచుండు నా
ప్రొద్దుటిస్వప్నగాథ తలపోయు గగుర్పొను భారతాంబికా
పద్దశ తీఱునా? యనుఁ దపం బొనరించుఁ బ్రతిజ్ఞఁ దీర్పఁగన్.

ఆనాఁటి దేశనాయకు
లై నెగడినగోక్లెముఖ్యులౌ ధీరుల నె
య్యాన గడిదేఁటి శ్రీరా
మానుగ్రహపాత్రుఁ డాతఁ డధికుం డాయెన్. 3

శ్రీమత్స్వారాజ్య సంస్థా
స్వామి మహానాయకుండు జమదగ్నిసుతుఁ
రాముఁ దలపించువీర
గ్రామణి యానాఁడు బాలగంగాధరుఁడే 4

పాండితీవైభవంబు వాక్పటిమ నేర్పు
పల్కుబడియు స్వారాజ్యపిపాస గలిగి
జనులహృదయంబులను జూఱగొనినకతనఁ
దిలకు నెల్లరు భారతతిలక మనిరి. 5

మకుటంబు లేదన్నమాట కానీ మహా
రాష్ట్రంబునకు మహారాజతండు
ఖైదిచిహ్నము లేదు గాని స్వాతంత్ర్యేచ్ఛఁ
గారాగృహపుఁబ్రాఁతకాఁపతండు
ఖడ్గంబుఁ బట్టఁడు గాని రక్తము చింద
వలె లక్ష్మి కనుతీవ్రవాది యతఁడు
కాఁ డరూపుం డంతె కాని దాస్యాభ్రంబుఁ
జెండాడఁ జండానిలుం డతండు

తఱచి గీతాబ్ధి నొకమాలఁ దద్రహస్య
మణులతోఁ గూరిచినలోకమాన్యుఁ డతఁడు
భోగి త్యాగియు మఱి కర్మయోగి గాని
కాఁడు సామాన్యనరుఁడు గంగాధరుండు. 6

అలఘున కాతిలకప్రభునకయ్యాది యంతిమకాల మాగుణో
జ్జ్వలు దరిసింప వచ్చె గుణసాగరుఁడౌ మనగాంధి యుత్తరిక్

దిల కనె నన్నుఁ జూడఁ జనుదెంచితివా? యని; శోకవార్ధిమ
గ్నులయిరి వార లిర్వురునుగొండక సేపు కవుంగిలించుచున్ 8

సాగిలెఁ బ్రభుపాట్టఁ దల దూర్చి మిగుల గాంధి
ప్రభువు విలపించెఁ జేతులఁ బ్రామి యతని
ఒక్కయఱగంట కాల మీ పక్కి నడవ
శక్తిగోల్పోయెఁ బ్రభు వన సాగె వెజ్జు 9

తిలకు చేఁ దాఁకి పావను సలిపి కంటి
నీట నభిషిక్తుఁ గావించి నేఁటినుండి
నాయకుఁడు గాంధి యనియె జనంబుతోడ
సంక్రమింపంగఁ జేసి స్వశక్తు లెల్ల. 10

అది యద్భుత, మది దైవిక
మది రామద్వయసమాగమాభము, ముఖ్యం
బది యన్యోన్యవిభేదా
స్పదనాయకయుగళ మేకభావం బగుటన్ 11

భారతమందునం బరమపావనఘట్టము భిన్నభిన్న మా
కారము గల్గునాపగలుగంగ కళిందజ చేరు దేశ, మా
తీరె విరుద్ధభావములఁ దెల్పెడునిద్దఱు దేశనాయకుల్
కూరిమి నైకమత్యమునకున్ దొరఁకొన్న మహాప్రదేశమున్

సవితకడనుండి దివసావసానమందు
అధిక తేజంబు గొని వెల్గునగ్నిహోత్ర
తిలకుకడనుండి దివ్యశక్తిని గ్రహించి
అధికముగ వెల్గె గాంధీమహాత్ముఁ డపుడు 13

ఎల్లవారును దనమాట కెదురు చూడ
నాయకులు తనయానలో నడుచుచుండ
ప్రజలభారంబు తనతలపైని బడుచు
గాంధి నిరపాయమార్గ మార్గణకుఁ గడఁగె. 14

కార్యసాఫల్యమునకు మార్గములు రెండు
ప్రణయహింసాపథంబు లాద్వయమునందు
ప్రణయ మనపాయమార్గంబు బహుఫలంబు
రెండవది దుష్టఫలము వర్జింపవలయు. 15

హింసను హింసచే గెలువనెంచుట గౌరవ మిచ్చు నేగదా
హింసకు; దానిగౌరవముహింసక గౌరవ ముగ్గడించులే;
హింసకులే మహామహులయేని దురాక్రమణప్రవీణ వి
ధ్వంసకవన్యసత్త్వములుదాత్తతమంబులు గావె చూడఁగన్

ప్రతిపదభయంకరంబు దుర్భరవిషాద
భరము దుశ్శాసనామిత్రోపద్రవంబు
దురధిగమమును గంటకదూషితంబు
ఘాతుకులరాజ్య మడవి యొక్కటియె గాదె. 17

రాజ్యము రంజకత్వమున రావలెఁ గత్తులతోఁ గటార్లతో
యోజ్యముగాదుమారణమయోమయకృత్యముగానఁ బ్రేమసా
మ్రాజ్యమె ప్రాజ్యమిందులకుమార్గముఁ జూతునుగాకయంచు నా
పూజ్యుఁ డెఱింగె శాంతిరణమున్ సహకారనివారణాస్త్రముల్

దీనిన్ 'కాంగ్రెసు' సంస్థయందుఁ బ్రతిపాదింపంగ నాఁనాటివి
జ్ఞానుల్ దేశహితైషు లెల్లఁ బ్రతిపక్షం బూని ఖండించి రెం

[illegible]దైనన్ శాం[illegible]ములో మహాత్మ్యుండుత దీయాక్షేపకోటిన్ సమా
ధాన శ్రేణి [illegible] సలిపి సిద్ధాంతించె స్వోపజ్ఞముల్

వాదిబలమున [illegible] గెల్వ[illegible]నమ్ము[illegible] గాక
[illegible]మ్మకము [illegible] దీ[illegible] దీన
వాంఛితా[illegible] సి[illegible] [illegible]యైన
నేరవయి గా[illegible] సుప్రమాణ చూపె మనుజు 18

సాంగోపాంగ[illegible]
[illegible]గళిత[illegible] [illegible] గమో సాగింపన్
సంగి ప్రతి[illegible]
భంగి [illegible] భారతీయనుల్ 19

[illegible] మీ తె[illegible] య రాత్రికి నేనిఁ గోరనా,
[illegible] [illegible]గా, [illegible]లో అహింస యో
[illegible] ఏసి[illegible] [illegible] నెత్తి, గల్గ నచింప రాఘు [illegible]
[illegible] [illegible] సేవక [illegible] శాస్త్రశుల్

[illegible]డీ! భా[illegible] [illegible]! [illegible]డి! మహాత్ముగానముల్
[illegible] [illegible]చెన్ మహాత్మ్య[illegible] [illegible]ల్
[illegible]ండింపు[illegible] [illegible] బూని శాంత్య[illegible]కిన్
రండీ! [illegible] [illegible]కిన్ [illegible] [illegible]ంపుఁడీ

ఏ జనయిత్రి[illegible] [illegible] [illegible]నారమో
ఏ జనయిత్రి[illegible] [illegible] మెయి నీగతిఁ బెంచినారమో
ఆ జనయిత్రి[illegible] [illegible] దాస్య శృంఖలల్
తేజునఁ ద్రుంచి [illegible] దేబెలు భూమికి భారజీవనుల్

వారి సువర్ణవర్ణముల వ్రాయుదు రుత్తమకావ్యమాలలో,
వారలవిగ్రహాలు కొలువం బడు, వారికి వీరపూజ ల
వ్వారిగ సాగుఁ బోల్చెదరు వారల శూరుల, కబ్బు స్వర్గ మ
వ్వారికి, దేశసేవ కని వారణ నెవ్వరు ప్రాణ మిత్తురో 23

అని యామహాత్ముఁ డెలుఁగి
చ్చిన యానద్భారతంబుఁ జెచ్చెర రాసా
గెను మాతృదేశసేవకు;
అనుపదమే యాంధ్రదేశ 'మహామస్మి' యనెన్. 24

సాధింపవలె స్వారాజ్యం బంచు శ్రీదేశ
భక్తుండు మున్ముందె బయలు దేఱె
ఆర్జింతు స్వాతంత్ర్య మని యాంధ్రకేసరి
భూనభంబులు కంపింగ బొబ్బ వెట్టె
భారతాంబాదాస్యబంధంబుఁ దెగఁద్రెంప
ముఱియుచు శ్రీసాంబమూర్తి వెడలె
భారతదేశసౌభాగ్యంబుఁ గోరుచుఁ
గాళేశ్వరుండు శీఘ్రముగఁ గదలె
మాడభూషియు శ్రీగొల్లపూడి యోరు
గంటియు శివయ్య వీరయోగినులు ఏ, వి
రామయాదులు దండునారాయణాదు
లరిగి రాలించి గాంధిశంఖారవంబు. 25

కన్నాకు రామదండుకు
వెన్నుని పేరింటివాఁడు వెడలె, బయలు దే

తె న్నడిమపల్లి వీరుం
డున్నవదంపతులు వెడలి రుల్లాసముతోన్. 26

బ్రిహ్మజోస్యులు శ్రీ భోగరాజు మద్ది
వారు చలపతులుఁ గళావారు మఱియు
శీలముఁ జంద్రిమౌళి గోపాలరెడ్డి
రంగదంపతు లన్నపూర్ణయును జనిరి. 27

సంపదాదులు శ్రీరామశాస్త్రి గౌసు
బేగు గాలీబు కూర్మయాభిఖ్యమంత్రి
స్త్రీలు పురుషులు నెల్లవర్ణాలవారు
సాగిరి క్రమంబుగా శాంతిసమరమునకు. 28

ఉగ్రితరాగ్నిమండల సముజ్జ్వలదారుణశక్తిఁ బిచ్చి స
త్యాగ్రహమా? యెదుర్చుటమహాయుధమా! యనిలోఁ అహింసవీ
రాగ్రణి పల్కులా? యివి మహాత్ముఁడు తా నుపవాసపైత్యరు
గ్వ్యగ్రతఁబల్కెనంచుఁజొఱఁబాఱఁగుకొందఱుసంశయాత్మకుల్

ఇట్టులే దేశదేశాల నెంతమందొ
పలుకుబడి గలయోధులు ప్రాపు గాఁగ
తెల్లవారలగుండె జల్ జల్లు మనఁగ
నడిచె సత్యాగ్రహము గాంధినాయకతను 30

శాంతికవచుండు సత్యప్రశస్తరథుఁడు
అనశననిశాతశరుఁ డహింసాస్త్రవరుఁడు
అసదృశాధ్యాత్మబలుఁడు శాంత్యాజి వైరు
లదురుకొన గాంధి విహరించె నెదురులేక 31

ఔ న్నడిమపల్లి వీరం
డున్నదంపతులు వెడలి రుల్లాసముతోన్. 26

బ్రహ్మజోస్యులు శ్రీ భోగరాజు మద్ది
వారు చలపతులుగా గళ్ళావారు మఱియు
శీలముగా చంద్రమౌళి గోపాలరెడ్డి
రంగదంపతు లన్నపూర్ణయును జనిరి. 27

సంపదాదులు శ్రీరామశాస్త్రి గారు
బేగు గాలీబు కూర్మయాభిఖ్యమంత్రి
స్త్రీలు పురుషులు నెల్లవర్ణాలవారు
సాగిరి క్రమంబుగా శాంతిసమరమునకు. 28

ఉగ్రతరాగ్నిమండల సముజ్జ్వలదారుణశక్తిఁ బిచ్చి స
త్యాగ్రహమా? యెదుర్చుటమహాయుధమా! యనిలోఅహింసవీ
రాగ్రణి పల్కులా? యివి మహాత్ముఁడు తా నుపవాసపైత్యరు
గ్వ్యగ్రతఁ బల్కెనంచుఁ జొఱఁబాఱరుకొందఱు సంశయాత్మకుల్

ఇట్టులే దేశదేశాల నెంతమందొ
పలుకుబడి గలయోధులు ప్రాపు గాఁగ
తెల్లవారలగుండె జల్‌జల్లు మనఁగ
నడిచె సత్యాగ్రహము గాంధినాయకతను 30

శాంతికవచుండు సత్యప్రశస్తరథుఁడు
అనశననిశాతశరుఁ డహింసాస్త్రవరుఁడు
అసదృశాధ్యాత్మబలుఁడు శాంత్యాజి వైరు
లదురుకొన గాంధి విహరించె నెదురులేక 31

కట్టి తాఁ గట్టించె ఖాది నూలుపోగాలిఁ
గవలు పట్టువలువలు గట్టువారి
ఉఱికి తా నుఱికించెఁ జెఱసాలలకుఁ జంద్ర
శాలలఁ దూఁగుటుయ్యాలవారి
త్రిప్పి తాఁ ద్రిప్పించె దీక్ష రాట్నముఁ బ్రాలు
మాలు రాజాంతఃపురాలవారి
పూఁకి తా పూఁకించె దుశ్శాసనాగ్ని కుం
డా లార్పఁగా వనపాలవారి

వడికి వడికించెఁ బకిలిసూల్ వలువ నేయు
నడిచి నడిపించె సత్పథానన్ జనంబు
రాజకీయాజి యుక్త చదరంగమందు
ఆటకట్టెను సత్యాగ్రహాంబు గెలిచె 32

కుంటువడెఁ గ్రమముగ గార్జ్నమెంటుశక్తి
తెల్లదొరతనముల నన్నగిల్లె భక్తి
బుద్ధి చెడిపోయె నపుడు ప్రభుత్వమునకుఁ
గోవ నేఁడాయె కర్షకుల యను గన్న. 33

ఖాదీ కట్టిన గాంధిలోకి యుదిల్ నాఁ ద్రాఁగెన పతాకన్ మహా
హ్లాదం బొప్పంగఁ జేసెఁ గ్లిప్స సభా పాణిక్యముప్పైఁ బెట్టినన్
వేదిన్ బలిష్ఠన శాంతిసైనికులఁ దుప్పి దీప్తేం జై యనన్
దా దండించెఁ గటా! ప్రభుత్వమునకు న్యాయం బొకో నాంజనుల్

అల్లరి సాగఁ బెట్టి మహాత్ముఁడు స్వాతంత్ర పాప మెల్ల శాం
తిల్లఁగ దారుణానశనదీక్ష వహించు స్వదేశ మెల్ల భీ

తిల్లఁగ గుబ్బటిల్లఁ బరదేశము ఘూర్ణిల సర్వ ప్రకృతికల్;
తల్లడిలి మందిడి యాంగ్లవసుధాపతి దారికి వచ్చె నంతటన్ 35

ఇటు తెన్నిస్సాగ్ని పాపము
మటుమాయము సేయ శక్తి మహాత్మ మొసర్చన్
కటికీయు పాపనలు సే
యుటు చెఱలం [illegible] గాంధీ కొప్పించె దఱుచై 36

ఖేదో పాయక [illegible] దొరలు తా [illegible] బాలించుటన్
ఘనత [illegible] గాంధి [illegible] కేకిభావము గూర్చుమన్
మా [illegible] మమ్ము [illegible] తే మా [illegible] చియుం జెప్పియున్
[illegible] యుండియు పెట్టుత్రో

[illegible]

[illegible] మగుల్
[illegible]

[illegible] సెన్ 38

[illegible]
[illegible] బగులు!
వచ్చిరా! [illegible]
[illegible] లేలొ!
పెత్తి [illegible] పి
[illegible] నేం ?
పెట్టకయ్యము [illegible] తిప్పులు
సేయుంగ [illegible] శిశువేమ

ఇంటఁ దిని యింటివాసాల నెన్ను టిద్ది
అయ్యో! జానిసలం జేతు రయ్య! మమ్ము
జ్ఞాన ముదయించె మాయిండియాను వీడి
తెలుఁడీ తెల్లవారలారా! తెలుఁ డింక 39

ఇంటివార్ జానిసలు! పొరుగింటివారు
నాయకులు! మేలుసే లేటిన్యాయ మొక్కొ
మంచియో చెడ్డయో కొంత మాకుఁ దెలిసెఁ
జాలు మీయేలుబడి దొరల్! సాగిపొండు 40

ఏతన్మంత్రజపంబున
స్వాతంత్ర్యేచ్ఛయు స్వరాజ్యసౌభాగ్యరమా
ప్రీతియుఁ గలుగుడు వారికి
రాతిరి కలలన్ స్వరాజ్యరమ కన్పట్టున్ 41

హస్తినానగరసింహాసనంబున రాచ
చిన్నెల భరతాంబ యున్నయట్లు
ముద్దుపుత్రుఁడు గాంధి యొద్దనే సరిగద్దెఁ
జిఱునవ్వుతో సేవఁ జేయునట్లు
సచివరత్నంబులై జవహార్ పటేల్ ముఖ్య
నాయకుల్ కార్యముల్ నడుపునట్లు
అభినందనాల్ భారతాంబకుఁ దెలుపుచుఁ
బరనృపుల్ జోహార్లు పంపినట్లు

పండితకవీశ్వరులు గద్యపద్యములను
సంతసంబున మై పొంగఁ జదివినట్లు

వేలుపులు పూలు చల్లి దీవించినట్టు
లాప్రభాతంబుఁ గలతె సత్యాగ్రహులకు 42

ప్రజల కంతతకున్ దేశభక్తి ప్రబలె
నాడు నానాఁటఁ బరపాలనమున రోఁత
గడుసరులు తెల్లవా రది గాంచి గాంధి
ముఖులతోడను సంప్రతింపులకు దిగిరి. 43

అంత లండనుపురినుండి యవతరించెఁ
దఱచి స్వాతంత్ర్య మీా నమాత్యత్రయంబు
తమ్మిమొగ్గడముం బోలుదాని వారు
పన్ని రాకప్రణాళిక మిన్ను మన్ను నరసి 44

పాపపంకంబునందుండి బయలువడెనా?
చల్లనిప్రదేశముననుండి సంభవితెనా?
తాల్చెనో? సిరి కిందులో తమ్మివిరుల
ఇదిప్రణాళికయా? యేదో యెత్తు గాక 45

ఇది నిస్సారం బంత
ర్భిదమగ్ మూలం బపాయబీభత్సము సా
హ్రాదనాశకంబు పగకుం
గుదు ఏగు గని బయలుదేఱె గుసగుస లపుడే 46

ఇం దన్నదమ్ములుగ నును
హిందువులకు ముస్లిములకు నెద భేదిలఁగన్
హిందూస్థాన్, పాకిస్థాన్
సందర్భము మునల మట్లు సమకూర్పఁబడెన్. 47

ఈసఱిశాళిక గ గ్గసు నెప్పు డిప్పుడే
దేశమందుఁ బ్రశాంతికిఁ దెరువు గలదు
లేనిచో రక్తపాతంబుఁ బ్రాలిసేంద
తప్ప దనుచు సిక్ఖులు తెలిపి రప్పుడు. 48

భారతీయులతో మాన్యంపు సంధి సేత
వార లింగ్లాండునకుఁ జెల్లనీరె యంటు
ఇత్యాది యూరప్యానోర్త నాడు దలంప
జేయు నని తోంగ తెగతాళిఁ జేసి రప్పుడు. 49

బంగారం బంతభారతంబును ద్విధాభాగించుటల్ సాగునో
స్త్రింగోపనిర్కారణంబు లని యెంతో నాడు వారించినన్
హాంసుకా వినక లీగు దానికై కమున్ బౌరాడ గాంధీజి తా
నంగీకారముఁ జూపి లీగునకు సౌహార్ద్రంబె పాటించుచున్.

ఇంటిపో రింటఁ బడుతు మేల రవ్వ
యుందుఁ బరు లేది గోరిన నాతిఁ దోసఁగె
హాలహాలమును మ్రింగిన హారుఁడు గాంధి
అన్యు తెవ్వరు నైఁతు రయ్యాగమముల ? 51

ఒకటి రెండయ్యె నీపఱిశాళిక కతాన
అను విచారము గలదు మహాత్మునకును
నేల నొక వేళ్ళ, రెండింట నింగిఁ జూపి
చెప్పకయె చెప్పు దీనిఁ దచ్ఛిత్రిపటము. 52

ఆసచివత్రియి పదకం
బే సమయమునందు బైటి కేతెంచెనో ని

అత్తఱి రాధాకృష్ణా
ద్యుత్తము లభినందనముల నుత్సాహము రే
కెత్తంగ నుపన్యసించుచుం
జిత్తరు బొమ్మలా! యనంగఁ జేసిరి ప్రజలన్. 59

ఎన్ని విద్యుత్ప్రదీపంబు లున్నఁ జంద్ర
ధవళిమము లేని యారాత్రి, తండ్రి గాంధి
లేని కొల్వును జీఁకటుల్ గానె తోఁప
వెంటనె మహాత్ము జనదృష్టి వెదకసాగె. 60

ఏఁడి యెచ్చటఁ నున్నవాఁడు? మానవ్వుల
బాబూజి భారతభాగ్యరాశి
ఎల్లరు వచ్చిరి యేల రాఁడొక్కొ! యా
హారిజనంబులపాలియమరశాఖి
ఊరించు చెచ్చోట నున్నాఁడొ? యాంయహిం
సాధర్మతరుమహాస్వాదుఫలము
అగుపడఁడే! యసహాయోద్యమద్రష్ట
యాశాంతిసమరమహారథుండు

అవని భారంబుఁ దగుపట్టి కప్పగించి
హాయిగా వనిఁ దపమును జేయఁ బోవు
శాంత వేషుండు భారతచక్రవర్తి
యా? యనఁగఁ దోఁచుగాంధీమహాత్ముఁ డేఁడి? 61

అనుకొనుచు నుండ భక్తులు
జనకరతాళములతోడ జయనాదంబుల్

తనరన్ జవహరులాల్ ధీ
ఖని భారతసచివమాళి కడు నమ్రుండై 62

అల్లమహాత్ముఁ దలంచుచు
ముల్లోకము లొక్కచోట మూఁగినసభలో
ఢిల్లీరాణికి నతు లిడి
యెల్లరు వినుచుండఁ బలికె నివ్విధి భక్తిన్. 63

త్యాగ మొనర్చి సర్వమును దల్లి! నినుం గన మోమువాఁచి ధీ
సాగరు లైననాయకులు సాగిలి కోర్కె ఫలింపకే మహా
భాగుల మమ్మ! నిన్నుఁ గనుభాగ్యము మాకులభించె నేఁటికిన్
స్వాగత మమ్మ! నీకు గుణశాలిని! భారతభాగ్యదేవతా!

జయజయ! భారతమాతా!
జయజయ! స్వాతంత్ర్యనవ్యశక్తిసమేతా!
జయజయ! స్వరాజ్యలక్ష్మీ!
జయజయ! చక్రత్రివర్ణ చారుపతాకా! 65

అని స్వరాజ్యమహాలక్ష్మి కభ్యుదయము
గాఁగ స్వాగత మిచ్చి ప్రశంస సలిపి
అట్టిసంతోషవేళ మహాత్ముఁ డచట
లేమ చిత్తంబుఁ గలఁచ నీలీలఁ బలికె. 66

ఒకఁడుం బదుగురు నూర్గురు
నొకవేవురు లక్షమందియుం గోటియు నై
సకల జనానీకంబై
యకళంకుఁడు గాంధి భారతాంబన్ గొలిచెన్. 67

అమ్మహాత్ముఁడు గోరినయట్టిరాజ్య
మిపుడు రాలేదు రావచ్చు నెపుడొ ముందు
రామరాజ్యంబువలెనె స్వరాజ్య మొప్ప
వలయు నను దీక్ష గాంధీజి కలరు మదిని. 68

నేఁడు నవకాళిలో మహనీయుఁ డుండె
శాంతి నెలకొల్ప; నా గుణజలధి లేని
యీమహాసభ యాదవస్వామి లేని
యల్ల ధర్మజు రాజసూయంబుఁ బోలె. 69

ఎందునుండిన నా చిదానందమూర్తి
అంగరక్షగ దీవన లంపు మనకు
భారతోర్వి మహాత్ముసేవాఋణంబు
దీరవఁ జాలదు వినుఁడు తద్దివ్యసూక్తి. 70

శ్రమల సాధించినా మీస్వరాజ్యలక్ష్మి
దర్శన మొనర్పుఁడయ్య! మీ త్యాగఫలము
మంచిగా నింక దీని దక్కించుకొనుట
మాన్యతములార! మీ యైకమత్యఫలము. 71

మనలఁ బలుగండములఁ గాచె నినకులీనుఁ
డీస్వరాజ్యమహాలక్ష్మి నిపుడు చూడ
పడసితిమి కొంత జీవితఫలము, మీకు
మంగళంబు లహింసను మఱవవలదు. 72

మనమనస్సుల సన్మార్గమునకుఁ ద్రిప్పి
మనము కోరుస్వరాజ్యంబు మనకుఁ గూర్చి

రామరాజ్యంబు సల్పి యీరాజ్య మెల్లఁ
గాచుతన్ రాముఁ డందఱఁ గరుణతోడ. 73

అనుడు మహాత్మునకున్ జై
యనువారు స్వతంత్రభారతావనికిన్ జై
యనువారు హస్తినకు జై
యనువారై వేడ్క బసల కరిగిరి జనముల్. 74

ఎల్లచోటుల నాగస్టు పదేను మాతృ
దేవి స్వాతంత్ర్యదేవిఁ బ్రార్థించి భక్తి
రక్తులం బూజసల్పి స్వారాజ్యలక్ష్మి
కనులముం దెల్లవారికిఁ గానిపించె. 75

నాఁడు క్షీరాంబునిధిమథనంబు సలుప
లక్ష్మి యవతారకోలాహలంబు జరిగె
నిస్సహాయాబ్ధి మథియింప నేఁడు రాజ్య
లక్ష్మి యవతారకోలాహలంబు మీఱె. 76

జెండా లేనినగళ్ళు తోరణశుభశ్రీ లేనివాకిళ్ళు బల్
తిండుల్ లేనికబోదికుంట్లు చలిపందిల్ లేని ముంగిళ్ళు మా
ర్తాండస్పర్థితటిత్ప్రదీపరుచిపూరాల్ లేని మేలిండ్లు పూ
దండల్ లేనిమహాత్మగుళ్ళు సికతాతైలంబు లాప్రొద్దునన్.

ఊరూరఁ దిరునాళ్ళయుత్సవంబులలోఁ ద
లంబ్రాలనాఁటి కోలాహలంబు
ఇంటింటఁ గడు పెండ్లియింటిలో వలెఁ బిండి
వంటతోఁ గుత్తుకబంటి విందు

వీథివీథుల శుభావిర్భావివిజయప
తాకోత్సవాభివందనవిధాలు,
సందుసందుల మహాసభలు 'వందేమాత
రం' గీతి గాంధిపేరప్రశస్తి

రాజభవనంబులందు దర్బార్లు మేళ
తాళములతోడ గ్రామప్రదక్షిణములు
రాజవీథులలో బహిరంగసభలు
కనవలెన్ నాఁడు స్వాతంత్ర్యదినమహంబు. 78

నాఁడు గుంటూరిలోఁ దెల్గునాఁటి మేటి
యైన హిందూకళాశాల యావరణము
క్రిక్కిఱిసె నుత్సవాలోకదృక్కులైన
పురజనాచార్యవిద్యార్థి వరులతోడ. 79

పెద్దవెలుంగిడుతద్వి
ద్యుద్దీపము లరసి బ్రమసి తోడ్తో నొకఁడీ
ప్రొద్దా? దీపావళి? యన
నొద్దం గలవారు నవ్వి రుద్రిక్తుఁడు గాన్. 80

నవ్వెద రేల? బాలుని మనంబు గ్రహింపక దాస్య మన్నచో
నివ్వసుధాతలిన్ నరకమే, నరకాసురుఁ డద్దియే; చనెన్
నెవ్వగఁ బోయె నాపిదప నెక్కొనుపండు వదేమొ? చెప్పుఁడీ
నవ్వగఁ బోకుఁడంచుఁ దననైపుణిఁ బాపె నొకండు తద్వ్యథన్
అట్టికోలాహలంబున నల్లఢిల్లి
యందు జరిగెడునపుడె విద్యాలయమున

లలితగతిఁ జేయఁ బడె రాజ్యలక్ష్మిపూజ
విస్తరము గాక యది కొంత విన్నవింతు. 82

క్షితిని శోధించి యుండియాచిత్రపటము
వ్రాసి నవధాన్యముల నారుఁ బోసి భరత
మాతృపట ముంచి స్వాతంత్ర్య కేతు వలర
రాజ్యలక్ష్మి నటన్ సుస్థిరం బొనర్చె. 83

నూతనకళాభివృద్ధికి
నూతనకులపతి స్వదేశినూతనపటుఁడై
నూతనసుమములఁ బూన్ణవి
నూతనకల్పమునఁ గొలిచె నూతనలక్ష్మిన్. 84

భాసిల భక్తిభావములు భారతమాతృపవిత్రనామ వి
న్యాసముతోఁ బ్రసూనముల నాత్మకరంబులఁ గొంచునం దుప
న్యాసకు లంబ కర్చన పొనర్చుట కన్నులపండు వయ్యె న
భ్యాసముఁ జూపుచుండిరో! కళార్థుల కన్నులు గోచరించుచున్.

జలజాలయకున్ రంభా
ఫలములతో నారికేళఫలనైవేద్యం
బు లొసఁగి కర్పూరముతోఁ
బొలుపుగ నారతియు మంత్రపుష్ప మగుపయిన్. 86

గుఱుతుగ స్వాతంత్రతకుఁ గుడి
కరమున భారతపతాక గలపటములు చె
చ్చెరఁ దాల్చి మధురమధుర
స్వరు లెల్లరుఁ బాడి రిట్లు జయగీతములన్. 87

అయే భావయధ్వం వయం భారతీయాః
స్వయం దేవవాణీప్రియా అస్మదీయాః
భయం పారతంత్ర్యోద్భవం సాధు హిత్వా
జయం మాతృభూమే రయం సాధయామః 88

అహో శైలై ర్మహీయోభి రేకత్ర దుర్గా
మహాసాగరే సైకతో దుష్ప్రవేశా
బహూద్యాన పుణ్యాపగా దీప్యమానా
మహత్త్వా సమృద్ధే రహో మాతృభూమేః 89

మహీభృద్వరై రామమాంధాతృముఖ్యైః
మహద్భిః స్వతంత్రై ర్మహీ పాలితా నః
అహో! దాస్యరూపం మహాస్వప్న మేత్యోః
జ్జహో వద్య నిద్రాం స్వతంత్రాధునా సా 90

స్వతంత్రత్వచిహ్నం పతాకైవ లోకే
నితాంతం స్వరాజ్యం న తా మంతరేణ
వ్రతం సీకురుధ్వం పతాకావనార్థం
హితం జీవితం స్వం మతం సర్వ మేషా 91

పతాకాంతరాళే స్థితం విష్ణుచక్రం
బతాశోకభూమీపతే ర్ధర్మచక్రమ్
హితం గాంధిచక్రం కృతం తద్విచారై
ర్నతి స్తేఽస్తు విద్వ్యత్తతేః కాలచక్ర! 92

న సత్యాగ్రహా దస్త్యుపాయేషు రాజా
నచాస్త్రం హ్యహింసాసమానం ప్రధానమ్
మహర్షి ర్మహాత్మా ఽనయో ర్దివ్యశక్త్యోః
ప్రయోక్తుః ఫలం దాస్యముక్తిః స్వరాజ్యమ్ 93

వయం మోచితా దాస్యరూపాత్ పిశాచాత్
జయం మాతృదేవీదయాం చార్జయిత్వా
నయామోఽథ కాలం ప్రియాన్ సందిశంతో
దయాసత్యశౌచాభయాదీన్ ప్రశాంత్యా 94

భవేత్ సంగతా మంగళై ర్మాతృభూమిః
భవే చ్ఛ్యామలా సస్యరాశ్యా సమంతాత్
భవే ద్వాగ్విహారోఽ న్వహం వర్ధమానో
భవేయుః సమస్తా జనాః పూర్ణకామాః 95

ఇయం పాఠశాలా కళాభిర్విశాలా
సదా శారదాయా భవేన్నాట్యశాలా
శుభం పాలకేభ్యః శుభం బాలకేభ్యః
శుభం బోధకేభ్యః శుభం ధార్మికేభ్యః 96

మఱునాఁ డూరేగింపులు
భరతాంబాపూజనములు భారతవీరా
దరగాథలు జరుపుటకున్
సరిగా నిర్వదియునాల్గుఁ జాలవు గంటల్. 97

మాతృదేవీ ప్రసాదంబు మధుర మధుర
భక్ష్యములు పాఠశాలలఁ బంచఁబడియె
నాఁటి యుత్సవ మెవఁడు వర్ణనమొనర్పఁ
దతమహానంద ఘనము స్వాతంత్ర్యదినము 98

దేశాలేలు కిరీటధారులగు ధాత్రీనాథు లధ్యక్షులున్
ధీశాలుల్ సచివోత్తముల్ సమరని స్త్రింశాభులౌ సర్వసే
నేశుల్ విశ్వకళాలయేశులును వాణీశుల్ కవీశుల్ సుసం
దేశాలంపిరి నాఁడు భారతసమృద్ధిం గోరుచున్ ఢిల్లికిన్. 99

ఆఖ్యగుంటూరు నగర కళాలయంపుఁ
బ్రిన్సిపాలు స్వపండితాభిహితభావ
సుందర శ్లోకషట్కంబు ముందుగానె
అంపె ఢిల్లికి నభినందనాళితోడ. 100

మాన్యుఁడున్ భారత ప్రథమ ప్రధాని
పాలితేష్టుండు జవహరులాలు నెహ్రు
వారి వారికిఁదమ యధికారరీతిఁ
దగిన ప్రత్యుత్తరముల నత్తఱినె యొసఁగె 101

బుధనుతగుణసారా! బుచ్చమాంబాకుమారా!
మధురమధురభాషా! మాన్య దేశీయ వేషా!
అధరితపరదాస్యా! ఆర్యగాంధ్యైకవశ్యా!
విధువదమలధామా! వేంకటప్పయ్యనామా! 102

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ ద్వితీయ బిందువు

శ్రీ


శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము



(తృతీయ బిందువు)



శ్రీకొండా వంశార్ణవ
రాకాజైవాతృకా! కరంచంద్ గాంధీ
స్వీకారపాత్రి! వినుమా
శ్రీకోటయ మంత్రి పుత్త్రి! శీలపవిత్రా! 1

లాటీపోటులధాటి కోరువు, చెఱన్ లక్ష్యంబు గావింప కా
రాటం బూనక చేయు మేల్తపము, పోరాటంపు మేలిన్ బ్రజా
కోటిం జొన్పఁగ యాత్రలున్, నిరశనాకుంఠవ్రతోద్యోగముల్
నేఁటన్ మాకు ఫలించెఁ గొంతయని గాంధీ యోగి పొంగెన్ మదిన్

ఆత్మబుద్ధి స్వరాజ్యవజ్రాంగి గాఁగ
భారతామాత్యులు స్వసూక్తి గారవింప
శాంతిసందేశ మర్థింప సకలజగము
చేయు మానవసేవ కొల్లాయిగాంధి. 3

భరతజనావనము ప్రజా
పరిషత్తే నెఱప గాంధి పైఁబడుతత్త
ద్భరములఁ దీర్చుచు శ్రీరఘు
వరుఁ గొల్చుచు ఢిల్లి గౌరవంబున నుండెన్ 4

భూవిభాగోత్థితాగ్ని విస్ఫురితకీల
చల్లఁబడియు మహాత్మప్రశాంతబోధ
వారి మతకలహంబుల పేర సారె
సారెకు మహాత్మమనసు వేసారఁ జేసె 5

ఒక్కమార్ దానికై తుద కుపవసింప
వణఁకి భారత మెల్లఁ దద్వాంఛ లేమఁ
దీర్చె మాన్పించె. హింసావిధేయుల కది
గిట్ట దాగాంధిపైఁ గన్ను గుట్టె దాన 6

రాముండున్ దలపోసె. జ్ఞాని యగుటన్ రాఁజెల్లు మోక్షానకి
ధీమంతుండు స్వరాజ్యపుంబ్రతినయున్ దీర్చెం గృతార్థుండిటన్
క్షేమం బీతనికిన్ ఘటించుఁ బ్రజలన్ సేవింప జీవింపనే
కామం బున్నది కాని కష్టములడాకల్ సైచు నెన్నాళ్ళకున్.

ఈతఁడు జితేంద్రియుం డయ్యు భూతకరుణ
భారతీయులదాస్యంబుఁ బాఱఁదోల
నను స్వరాజ్యేందిరగనె ధ్యానం బొనర్చి
సిద్ధుఁ డాయెను మోక్ష మిచ్చెదనుగాక. 8

అని తలఁచి రాముఁ డాతని
మనసున్ మాఱుప నదేమొ! మనగాంధికి జే

వనముపయి గ్రోఁత వోఁడమర్
మునుపటిమతి పోయి రాము మోక్షమె కోరుర్ 9

రాగసుధాఝరిన్ జగము రామమయం బొనరించి సర్వమున్
ద్త్యాగముఁ జేసి రామపద తామరసంబులె నమ్మికొన్న యా
త్యాగయ యోగికిం బరమధామ మొసంగినరోజునన్ మహా
త్యాగికి గాంధికిన్ నిజపదంబిడ నెంచె రఘూద్వహుం డెదన్

అదిపుష్యబహుళపంచమి
త్రిదశాహితగురుదినము నిధిద్విఖ్యసుభూ
విదితము శాల్యబ్దంబునఁ
బదపడిఁ గీర్త్యము మహాత్మపంచమి పేరన్ 11

తెలతెలవాఱుచుండఁగ మదిన్ రఘురాముపదాంబుజంబులన్
దలఁచుచు లేచి నూతనపథంబున భారతరాజ్యపాలనో
జ్జ్వలపదకంబు వ్రాసి కృతసర్వుఁడు శ్రీబుజి వేచె భక్తిని
శ్చల కృతకృత్య యాశబరిచాడ్పున రామునసుగ్రహార్థమై

భారతోపప్రధాని సంభాషణార్థ
మరుగుదేరఁగ మాటాడి యంపి గంట
లైదుకా సూర్యుఁ డపరాశ నలర గాంధి
ప్రార్థనకు వచ్చుచుండు పాకిబారిఁ బడియె 13

సీ! లక్షింపఁడు నన్ను రాచపనిపైఁ జిత్తంబుతోఁ బ్రార్థనా
కాలాతిక్రమణం బొనర్చె నని శిక్షన్ వేసితే? సాధు జీ
వాలర్ దీసితి నేమొ తత్ఫలము కష్టం జేసినావా? దయా
శీలా! మోక్ష మొసంగ నీదుదరికిన్ జేకొంటివా? ధన్యుఁడర్

పిలచితిని మిత్రిఁ బలుసార్లు పలుక వామె
చావుకై జంకను సహింససేవ కొంత
మిగిలె నీదయయున్న చో దిగులు లేదు
రామ! యనుకొంచు మదిగాంధి భూమి కొరగె. 15

ఇది యే మిది యే మనుచున్
బదబడి ఘాతుకతుపాకిబారులవలనన్
సదయుండు గాంధి హత్యకుఁ
గుదురైనాఁ డనుచుఁ దెలిసికొని యెల్లజనుల్ 16

రామనిర్యాణ మప్పు డేరహిఁ జెలంగె
గాంధినిర్యాణ మప్పు డక్కరణి జరిగె
వదలె నసుఁ బుణ్యాత్ముఁ డని వసుధ యేడ్చెఁ
గుతుకపడె జ్ఞానిరాక వైకుంఠపురము. 17

ధైర్యహేమాద్రి నవభారతప్రధాని
అమరసదృశునకా ఘోరహత్య! అందుఁ
బెగ్గడగ నుండఁగా నేను, సిగ్గుసిగ్గ
టంచు వలవల యేడ్చి యేడ్పించె జనము 18

బంటు దళవాయి ప్రెగ్గడ ప్రభువు చక్రి
వర్తి చేవుండు భారతావనికిఁ బోయె
త్యాగి నిష్కామయోగి యథార్థవాది
శాంతిదూత ప్రపంచాన కంతరించె. 19

అనుచున్ బిర్లాభవనం
బున వెడలు విషాదశబ్దములు నిమిషములో

జనతంత్రిగతుల జగ
మ్మునఁ బ్రాఁక జనుల్ విలాపములు సేసి రిటుల్. 20

అబ్రహ్మణ్యం బబ్బ!
అబ్రహ్మణ్యంబు భారతాభ్యుదయకళా
వాబ్రిశి మనమహాత్మం
డబ్రమహింసకుఁడు హింస కాహుతి యాయెన్ 21

రతనంబున్ జెయిజార్చుకొంటివిఁక నూరా? పేర? నీకయ్యొ! భా
రతమా! నిశ్శరణంబ వైతివి పరార్థింబా! వృథా సూనృత
వ్రతమా! నీబ్రతు కింక, సద్గుణములారా! మీరు నిష్కాసితుల్
శతవర్షంబులు నీవు నిండెనె యహింసా! హింస! కాలూని తే?

కరుడు గట్టిన మేటికసికరం బనిపించు
లోకపూజ్యునకా? తుపాకిబారు
ఆ చెంపఁ గొట్టిన నీచెంపఁ జూపు స
త్యాగ్రహవ్రతునకా? యుగ్రహత్య
అంచితాహింసన్ బ్రసంగసత్ప్రతి గన్న
గుణనిధానమునకా? గుండుదెబ్బ
భారతమాతృదుర్భర దాస్యశృంఖలా
చ్ఛేదికా? వినుచు విషాదఘటన

ఎంత కష్టజీవి యెంత మహాత్యాగి
ఎంత దేశసేవి యెంత యోగి
ఇట్టి పరమపూజ్యుఁ గట్టిగ నిపసి సేయుఁ
జేయి యెట్లు వచ్చె నోయి సఖుఁడ! 23

శాంతుని శాంతిదూత యని సర్వజనంబులు మెప్ప గన్నధీ
మంతుని జక్రవర్తికరమానితు నార్య సహింసనైకసి
ద్ధాంతుని దాంతునిన్ భరతదాస్యహరున్ బరిమార్చితక్కటా!
ఇంతటి ఘాతుకత్యమున కెట్లొడిగట్టితి వోయి సోదరా! 24

పాయనిరక్తపిపాస నల్లాడు హిం
    సాపిశాచమునకా స్వాగతంబు
భారతదేశ సౌభాగ్యవిధాతయా
    పరిహారమునకా? వీడుకోలు
అంతర్విభేదతంత్రాస్పృశ్యభావపా
    పిష్టదాస్యమునకా వేడికోలు
ఘోరహత్యాకాండమున్ గుఱియైన భద్ర
    తాసమున్నతికా? సమాప్తి
అయ్యయో! తొలిపూజ నీ కబ్బెనేఁడా?
శాంతిరాజ్యమ్ము నెలకొల్ప సంబరపడు
నాయకున్ రూపుమాపి పినాయకుండ!
భారతశ్రీకి విఘ్న మేర్పఱచినావు. 25

ఏమనుకొంటివోయి పొలయించితి విట్లు మహాత్ము నక్కటా!
భువనమునన్ గిరీటమును బూనని భారతచక్రవర్తికి
యనఘాతి సేత భారతమహాప్రజకే యవమాన మంచెఱుం
గవా? కలకాల మీయఘము కాల్చుఁగదా! పుటపాకవేదనన్
భగవత్ప్రార్థన సల్పి యెల్లరకు సద్భక్తిన్ బ్రబోధించుగాం
ధిగురున్ గాల్చుఁగఁ జేతు లెట్లువడెన్ దేశాలు దేశాల వే

పొగిలెన్ భారతజాతి కెల్లఁ దలవంపుల్ గల్గె నీచేఁతకున్
భగవద్భాగవతాపచారభవ మీ పాపం బెటుల్ సైతువో?

సోదర! ప్రాణముం దృణము చొప్పునఁ జూచిన మేటిత్యాగి వే
యేఁడువు గాక యెల్లరకు నార్తి ఘటించితి వయ్యో! నీమనో
వేదన యేమొ గాని పెఱవేదనలం బడి రాజ్యలక్ష్మి సం
పాదనఁ జేసి యిచ్చినయుపాస్యు జగజ్జనకున్ హరించితే?

ప్రాణం బడిగినదీన
త్రాణపరాయణుఁ డతండు తప్పక యీఁడే?
కౌణపకృత్యం బిది క
ల్యాణాత్మ మహాత్ము దునిమి లాఘవమైతే? 29

తనమేనఁ గలమాంసమును బావురమ్మఁ గా
నఁగ నిచ్చుశిబిచక్రవర్తి కన్న
అమరేంద్రునకుఁ గత్తళముఁ గత్తిరించి యి
చ్చినదాత యా సూతతనయు కన్న
తను విచ్చి శంఖచూడుని గాచుపుణ్యజీ
వనుఁడు జీమూతవాహనుని కన్న
తనుఁ గూలిచెడుమార్గమును దెల్పి ధర్మనం
దనుదిగుల్ ప్రాపు శాంతనవు కన్న

తగ్గునే యీమహాత్యాగి ధర్మమూర్తి
కాయ మొసఁగఁడె నీదీనకథను విన్న
వజ్రమునఁ జేసి యుండఁగా వలయు నీదు
మానసము పూనుకొంటి వీకానిపనికి. 30

పడిపోయెఁ గద కటా! కుడిచేయి భారత
ప్రముఖుఁడౌ మా నెహ్రూపండితునకు
జారిపోయెను గదా భారతాంబాకంఠ
నవరత్నమాలలో నాయకమణి
అస్తమించెను గదా యలముకో జగము దుః
ఖాంధకారము లోకబాంధవుండు
నిర్గమించెను గదా నిష్కామ యోగి మ
హాత్ముఁడు దేశభక్తాప్తసఖుఁడు
తరలెను గదా యహింసావతారమూర్తి
అకట! పరలోకమునకు నీయవనినుండి
లేదు లే దిందె మనగాంధి లీనమాయె
మదులు మార్పంగ నెల్లర హృదయమందు. 31

హింస భయంపడెన్ దను సహింపఁ డహింసకుఁ డంచు జత్తవి
భ్రంశితఁ జెంది రక్షకుఁ దుపాకిగ మాఱి యకార్యమున్ మహా
వంశ! క్షమింపు మంచు నభివందనముం బొనరించి ఎూరె న
స్త్రింశముఁబోలె శ్రీహరి నుతింపఁగ వచ్చుమహాత్ము వక్షమున్

ఘాతుకుల నేని గరుణతోఁ గాంచుగాంధి
క్రూరనళి కాస్త్రనిర్గతగుళిక నపుడు
రామ! జయరామ! రఘురామ! రామ! యనుచు
రామమూర్తిగనే యంతరమునఁ దాల్చె. 33

కాలుచుం దాను చందనకాష్ఠములను
గుండెలో దాగినతుపాకిగుండుఁ గాచె

పడిపోయెఁ గద కటా! కుడిచేయి భారత
ప్రముఖుఁడౌ మా నెహ్రూపండితునకు
జారిపోయెను గదా భారతాంబాకంఠ
నవరత్నమాలలో నాయకమణి
అస్తమించెను గదా యిలమునకో జగము దుః
ఖాంధకారము లోకబాంధవుండు
నిర్గమించెను గదా నిష్కామయోగి మ
హాత్ముఁడు దేశభక్తాప్తసఖుఁడు
తరలెను గదా యహింసావతారమూర్తి
అకట! పరలోకమునకు నీవవనినుండి
లేదు లేదిందె మనగాంధి లీనమాయె
మదులు మార్పంగ నెల్లర హృదయమందు. 31

హింస భయంపడెన్ దను సహింపఁ డహింసకుఁ డంచు శత్రువి
భ్రాంశితఁ జెంది రక్షకుఁ దుపాకిగ మారి యకార్యమున్ మహా
వంశ! క్షమింపు మంచు నభివందనముం బొనరించి పారెవి
స్త్రింశముఁబోలె శ్రీహరి నుతింపఁగ వచ్చుమహాత్మువక్షమున్

ఘాతుకుల నేనిఁ గరుణతోఁ గాంచు గాంధి
క్రూరనళికాస్త్రనిర్గతగుళిక నపుడు
రామ! జయరామ! రఘురామ! రామ! యనుచు
రామమూర్తిగనే యంతరమునఁ దాల్చె. 33
కాలుచుం దాను చందనకాష్ఠములను
గుండెలో దాగినతుపాకిగుండుఁ గాచె

భద్రి మఱుచోట నుంచె మైఁ బాయునపుడు
ఆశ్రితుల వీడలేదు మహాత్ము లెపుడు. 34

నాఁడు భూసుతఁ గావఁ బ్రాణములు వీడ
ఊర్ధ్వలోకంబు లిడె విహగోత్తమునకు
నేఁడు తనప్రార్థనకె మేను వీడ నొసఁగె
రాముఁడు మహాత్మునకు మోక్షరాజధాని 35

శ్రీమద్భారతపుణ్యభూమిజనయిత్రీగర్భముక్తామణీ !
నేమం బొప్పఁగ మాతృభూమి సేవఁ జేసెన్ నీవలెన్ గొల్చెనే?
నీమేనిన్ బలియిచ్చినాఁడవు గదా నీతల్లికై యంతరా
రామా! నిన్నిఁకఁ జూడమా భరతవీరా? కానరావా? యిఁకన్

ఎల్ల వేళల నెవ్వరో యేగుదెంతురి
కుప్ప తెప్పలుగా నీకుఁ గూర్కు లేదు
నిద్దురకు మోము వాచియుంటివి మహాత్మ !
దొరకనే నేఁడు పెద్దనిద్దురకు సెలవు. 37

దుష్కరకార్యంబులను బ
రిష్కార మొనర్ప నీసరిన్ గనుగొనమో
నిష్కామయోగి ! యీనీ
నిష్క్రమణం బెల్లవారినిం గలఁచెఁ గడున్ 38

నీమరణవార్తతోడనె
నీమీఁదం బ్రాణ మున్ననీభక్తులు శ్రీ
కామయుత మేను వీడిరి
సామాన్యమె? త్వద్విరహవిషాదము తండ్రీ ? 39

దేశమునకు స్వరాజ్య మేతెంచినప్పు
డెంతయానంద మందె మాయంతరంబు
అంతకుఁ బదింతలుగ నిపు డార్తిఁ జెందె
నీవులేనిస్వరాజ్యంబు నిష్ఫలంబు 40

నీవే స్వరాజ్య మవు మఱి
నీవే స్వాతంత్ర్యమవు మనీషివరేణ్యా !
నీవే భరతావనికిన్
జీవంబ వచేతనం బిసీ జగ మింకన్ 41

మాకున్ మేలొనఁగూర్చినాఁడవు మహాత్మా! బుద్ధరూపంబునన్
సాకల్యంబుగజన్మమందుఁబశుహింసన్మాన్పి,మా ర్కేల్ సమో
వాకంబుల్ వెగటంచు లేనియెడమా పాల్ పుచ్చుకొండంచుమీ
కైకో లందినమేఁక లీచనవు పోఁగా నెంత వాపోవునో ! 42

ఓకరుణాస్వరూప భవదుగ్రహతిన్ విని శిష్యులున్ సుధీ
లోకము గూడు పెద్దసభలోనికి మాదుకశాలయంబునం
దేకడనుండి వచ్చెనొకొ యెవ్వరుఁ దోలినఁ బోదు నెవ్వగన్
మేఁక యొకండు త్వత్పట సమీపమునందు నెప్రాకులాడుచున్

ఎవరిని వెతపెట్టదు నీ
నవవిరహం బెడియు లేనినాహృదయంబున్
జవజవఁ జేసె నహింసా
సవనార్పితపుణ్యపూతచారుశరీరా ! 43

గౌరవం బది నీయందుఁ గలదు కాని
నేను నీయుద్యమంబులో లేను దొల్లి

ఈమహాదుఃఖవార్త నన్నిట్లు మార్చెఁ
గూలు నీవెతఁ గొండ, నాగుండె యెంత 46

దేశదాస్యము వాపినధీరమణికిఁ
దోడుపడ నైతి నీకు నే ద్రోహి నకట !
అశ్రుబిందులతోడ నీయమరగాథఁ
గబ్బముగ వ్రాసి యోమసిఁ గడుగుకొందు

చిఱునవ్వు మొల్కు లాస్యపరసీరుహాసీమల లాస్యమాడ ని
బ్బరముగ నీవు భారతశుభప్రతిపత్తిని జూడ నూటిపై
నిఱువదివత్సరంబులు మహిన్ విలసిల్లుదు నంచుఁ బల్కు సం
బరపడినాము గాంధినవభాస్కర ! అప్పుడె యస్తమించితే?

పొరిఁబొరి నంబరంబున నభోమణి వెల్గెడుఁగాక యానిశా
కరుఁడును రేలవెన్నెలలఁగాయుత భారతభాగ్యదేవతా
వరుఁడవు నీవు లేమి గుణవారిధి ! జీవిత మంధకారబం
ధురమయిపోయెఁ ద్వద్విరహదుఃఖములోక మెటుల్ భరించునో?

కరములు దోయిలించుచు జగజ్జను లెల్లరు నర్ఘ్య మిచ్చియా
దరమున లోకబంధు వని దండముఁ బెట్టఁగ సత్పథస్థితిన్
ధరణిఁ బవిత్రమున్ సలిపి ధర్మపథంబున నిల్పి లోకమున్
మఱుఁగయిపోతిరొక్కొయొకమాఱెమహాత్మక! నీవుసూర్యుడున్

అకటా ! కోల్పోయిరిగా
ఒకసారియె రెండు మణుల నుర్వియు దివియున్
ప్రకటోరుకాంతులన్ నా
యకమణి నిన్నున్ నవగ్రహాగ్రణి ద్యుమణిన్ 50

సుకవియు దేశభక్తుఁడును శూరుఁడు మువ్వురు నాదు మేనుఁ బ్ర
చ్చుకొనియె పుణ్యలోకములఁ జొత్తురు, వారన భీతి నా కహిం
సకుఁడవె? నన్ను నస్తమితుసల్పుచు మూఁడురకాల. నావ్యథన్
గను మిటు లుండు సంచు రవి గాఱియ వెట్టెనొ నిన్ను గుండులన్

చెలమ జలంబువోలె మరిఁ జెచ్చెర భావము లూరుచుండెడున్
గలమును సాగు బల్ వడిగఁ గబ్బము నీపయి వ్రాయ, తేజమేల్
తల గలవేల్పు టయ్య దయతామరతంపరయో! భవత్కృపా
బలమొ! యెఱుంగ నయ్యెదఁ బ్రబంధము విస్తరభీతి నాపుడున్

తావకార్ధాంగి కస్తూరిదేవి సాధ్వి
చెఱకు నీవో అహింస కిచ్చితిరి మేను
తెగువతోఁ దీసిపోని శూల్నగలు మీరు
వందనంబులు మీ కభినందనములు. 53

అకుటిలచారువృత్త మనహంకృతిపాత్రము మాతృదేశపూ
జక సహకారినాయకము సత్యదయానయ శాంతిదాంతిబో
ధకము స్వరాజ్యలాభసముదాత్త మహింసము గాంధిముఖ్యనా
యకము విషాదనాటక మహా! ముగిసెన్ భరతక్షితిశూన్యమై

కడుకొని ప్రాణమిత్రు లటు గన్పడుచున్ బ్రతిబంధకంబు లె
ప్పుడు నెసొసల్పుచున్ బోరుగుపోరులు దెచ్చుచుండగంబులే
ర్పడఁ గడముట్టఁ జేసితిరె? భారతదేశమణి ప్రదీపమున్
పడమటిగాడ్పులార! యిది పాయని పాపము నవ్వఁ బోవుఁడీ.

కులకఁగాఁ బోవుఁడీఁ మహాబలుల మంచుఁ
గాఁగలరు మీరు బలి మహానాగములకు

సాధుతరులపరీమళసంపదలను
దుండగంబున నెందాకఁ దోచుకొందురి ? 56

ఎత్తఱి సత్యమె పల్కును
చిత్తంబున మేలె గాని చెడుఁ దలపఁడు బల్
మెత్తనివాఁ డణఁచఁగఁబడె
నుత్తమపురుషాపరాధ మూరక చనునే ? 57

మాతృదాస్యవిముక్తికై మహితభక్తిఁ
బ్రాణసుమమున జానకీప్రాణకాంతు
నర్చితు నొనర్చినాఁ డహింసాధ్వరమునఁ
బడయుతన్ గాంధి నిర్వాణపరమసుఖము. 58

జయ జయ ! భారతదాస్యవిమోచన !
జయ జయ ! భూతదయానిరతా !
జయ జయ ! వైష్ణవగీతకుతూహల !
జయ జయ ! శాంతిదయాభరణా !
జయ జయ ! రామపదాంబుజమానస !
జయ జయ ! సర్వజగద్వినుతా !
జయ జయ ! భారతభాగ్యవిధాతృక !
జయ జయ ! గాంధిమహాపురుషా ! 59

రాముఁడు నీమనోబ్జమున రాజ్యముఁ జేయుమహాత్మ ! యా
రామునినామధేయమె నిరంతర మీవు భజించుచుందు వా
ధీమహితుండు బింబముగ దిద్దుదు వాత్మను. నీకుపాస్యముల్
రామునిసత్యదీక్ష పరరామలయందలిమాతృభావముల్ 60

లోకారాధనముం బొనర్పఁగ దయాళూ! నీవు శ్రీరామున
కై కష్టంబుల నైన సైఁచెదవు మాత్రిచ్ఛానుసారంబుగా
నాకానన్ ససతీసహోదరముగా నల్లాడె రాముండు నీ
వా? కారన్ ససతీసహోదరముగా నల్లాడితోఁ బ్రీతిగన్

చేసెమహోపకార మినసింహుఁడు తా నపకారకారి కా
కాసురముఖ్యకోటి కటె ఆదరణీయచరిత్ర! నీవునుం
జేసితివో! మహోపకృతిఁ జెట్టలు చేసినవారికిన్ దయా
భాసుర! రాముఁ డెల్లరకుఁ బ్రాణము నీవటె యుర్వికంతకున్

జగమున్ రామమయంబుఁ జేసె నతఁ డాశ్చర్యంబుగా నీవుని
జగమున్ గాంధిమయంబొనర్చితివి, రాజ్యంబుం బ్రజావాంఛితం
బుగఁ బాలించె నతండు నీవు నటులేవో! రామరాజ్యంబుఁ గూ
ర్పఁగ లోనెంచితివిర్వురున్ సుగుణులౌరా! యేకపత్నీవ్రతుల్

దేవతోత్తముఁ డయ్యె సీతావిభుండు
గుహకపివిభీషణాదులఁ గూడి మెలఁగె;
చక్రవర్తీడితుఁడ వయ్యె సౌమ్య! నీవు
హీనులాదిగ నెల్లరతోను మనవె? 64

మోక్షంబు నెవ్వ రెవ్వ ర
పేక్షింతురో రం డటంచుఁ బిలిచె నతఁడు నీ
వో! క్షేమ మెంచి దాస్యవి
మోక్షమునకుఁ బిలిచితివి సమూహముగఁ బ్రజన్ 65

రాము భజియింప వచ్చుచు
రామునిపై మనసు నిలిపి 'రామా! రామా!

'రామా!' యంచుం ద్రుటిలో
రాముని జేరితివి పురుషరత్నమ! గాంధీ! 66

మీరమణీయచరిత్రలు
భారతదేశంబునన్ బ్రపంచమున మహా
వీరచరిత్రాదికావ్యము
లై రాణించుత సదా బుధాదర మొప్పన్ 67

దుండగుల చెయిది నామదిఁ
జెండ రచించితిని గాంధిజీకృతి నీపే
రుండుకృతి కృతికిఁ బతి; యీ
కొండాకులు నేలు మేడుకొండలఱేఁడా !

కొండావంశ్యుఁడు వేంకటప్పయ సమాఖ్యుం డస్మదాంధ్రావనీ
చెండాలోత్తమయానకున్ మకుటమై శోభిల్లెడిన్ దేశభ
క్తుం డీతండు స్వరాజ్యసంగరమునన్ గోల్పోయియారోగ్యముం
గొండాడెన్ నిను నీరుజున్ సలుపుమీ గుణాఢ్యున్ వృషాద్రీశ్వరా!

కుడిభుజమై మహాత్మునకుఁ గొంకక జంకక పెద్దయయ్యుబల్
వడిఁ జెఱ కేఁగి మాన్చెఁ జెఱభారతమాతకు నీస్వరాజ్యమో
ఘుఁ డిపుడు రుగ్ణుఁ డాయెను గుదుర్పుమ! యీఘనుఁ డాంధ్ర
రాష్ట్రముం
బడయఁ దలంచునాంధ్రులకు బాసట గావలె వెంకటేశ్వరా!

కోరె నితండు స్వర్గమునఁ గొంచెము తావును జూప నిన్ను నీ
రునిగోర్కెఁ దీరకుము; దీర్పఁ దలంచెదొయాంధ్రరాష్ట్రముం

గూరిచి స్వర్గఖండ మిదిగో ననఁ జేసి సమస్తభోగముల్
చేరఁగఁ జేసి యుండె నివసింపఁగఁ జేయుము వేంకటేశ్వరా!

మంగళ మగు నీకృతికిన్
మంగళ మీకృతిని గొన్న మహనీయునకున్
మంగళము విన్నవారికి
మంగళములె కలుగు భరతమాతకు నెపుడున్ 72

తిరుపతి వేంకటపతిపై
వరసేవానందలహరి వ్రాసినప్రోడా!
విరచించి గాంధిచరితం
బరి పెట్టితిఁ గొనుము వేంకటప్పయప్రెగడా! 73

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ తృతీయ బిందువు
సర్వంబు సమాప్తంబు

శ్రీ

గుంటూరు చంద్రికాముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.